★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 7 సంచిక : 3 & 4 ఎడిటర్ : వై.కనకరాజు 2012 సెప్టెంబర్ 16-30&అక్టోబర్ 1-15 పేజీలు:12 ₹ : 10

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

రంగురాళ్లు ధరించుట అంధవిశ్వాసం

- టి.వి. 9




దేవుని నుండి నిన్ను దూరంచేసేది దేవుడు ఇచ్చినది కాదు. సాతానిచ్చినదే! అది ఉద్యోగమైనా, వ్యాపారమైనా, మరేదైనా....

- సామ్యూల్ ఆర్.పట్టా
హైద్రాబాద్



మాట పోగొట్టుకున్న తర్వాత మనిషికి ఎన్ని ఉన్నా లేనట్టే.

- డా. అక్కినేని నాగేశ్వరరావు
(భక్తతుకారాం చిత్రంలో)




ఆశ్చర్య కార్యములెన్నో ప్రభువైన యేసుక్రీస్తు చేసినట్లు బైబిలునందు వ్రాయించిన దేవునికి స్తోత్రములు చెల్లింప బద్ధులము. మానవాతీతముగా చేయబడిన, కనబడిన కార్యమేదైనా ఆశ్చర్యకరమే. యేసుక్రీస్తు తన బ్రతుకు కాలంలో చేసినటువంటి ఆశ్చర్యకార్యాలు తెలియజేసేందుకు నాకైతే ఈ జన్మ సరిపోతుందా? అన్పిస్తుంటుంది! కాని దేవుని చిత్త ప్రకారం చూస్తే సరిపోతుందనే నమ్మాలి. అందుకు 'దేవునికి స్తోత్రం'.

**★ ఆయన మాత్రమే ఆశ్చర్య కార్యములు చేయువాడు.**

**★ ప్రభువా, నీవు మహాత్మ్యము గలవాడవు. ఆశ్చర్యకార్యములు చేయువాడవు.**

ప్రపంచ జనాభాలో అత్యధిక శాతం ప్రజలు దేవుడు ఆశ్చర్య కార్యములు చేయువాడని నమ్ముతారు. మానవులు చేయలేని, చేయజాలని ఆశ్చర్యకార్యములు దేవుడొక్కడే చేయగలరని ఆస్తికులు (దేవుని నమ్మినవారు) సంపూర్ణముగా విశ్వసింస్తారు. మనమైతే అటువంటి శక్తిగల వ్రాయబడిన దేవుని మాట మన ప్రభువైన యేసుక్రీస్తు నందు సంపూర్ణముగా నెరవేరిందని మనకు తెలుసు. యేసుక్రీస్తు చేసిన అనేక ఆశ్చర్య కార్యములు నేటి దినాలలో ఘనంగా మనచే ప్రకటించబడు చున్నాయి. ఎందరో అలా చెప్పబడిన వాటిని నమ్మి ఆయనకు శిష్యులుగా మారుతున్నారు. మనమును ఆలాగుననే నమ్మి ఆయనకు శిష్యులమై ఆయనను 2లో

## 'సత్యం' అసత్యమైంది!

❑ ఏది సత్యం? ఏదసత్యం?



'సత్యం' పేరిట ఏర్పాటైన సంస్థ ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యతను పొందే టప్పుడు సంతోషించనివారే అరుదు. ఆ సత్యమే నేడు అసత్యంగా మారింది. ఇది రాష్ట్రాన్ని అనేకరకాలుగా కుదిపేసింది. అప్పటివరకు రామలింగరాజు చేసిన సేవలు ఎందుకూ కొరగానివయ్యాయి. ఇవన్నీ మనకు తెలిసినవే. దీనిపై అనేకమంది క్రైస్తవులు తమ స్పందనను ఇలా తెలుపుతున్నారు... 'లోకంలో ఓ మనిషి స్థాపించిన 'సత్యము' అసత్యముగా మారుట చూడగలిగాం. అందుకు భిన్నంగా ఎప్పటికీ అసత్యంగా మారని దేవుని వాక్యమైన 'సత్యము' మనం కలిగుండుటను బట్టి దేవునికి స్తోత్రములు చెబుదాం'. '**నీ (దేవుని) వాక్యమే సత్యము**' అన్న బైబిల్లో గల దేవుని మాటను మనం ప్రకటింపబద్ధులమంటున్నారు.

***లోకోక్తి :*** **గొప్పవారు కావాలంటే డబ్బులు కాదు ముఖ్యం. కష్టించి పనిచేసేతత్వం, ఉన్నత వ్యక్తిత్వం ఉండాలి. - జెరిమి కోలెరిల్.**


## పెరుగుతున్న తలపోట్లు!



మిస్టర్ క్లీన్ ముఖ్య మంత్రిగా పిలువ బడుతున్న కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ పరిపక్వత రాటుదేరుతుందని విశ్లేషకులంటున్నారు. దూకుడు కాస్త పెంచకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవంటున్నారు. తెలంగాణా నుంచి ఉద్యోగులవరకు, కార్పరేట్ సంస్థలనుంచి కార్పోరేషన్‌లవరకు రకరకాలుగా తలపోట్లు పెరుగుతూనే ఉన్నాయి. వీటన్నింటికి కళ్లెం వేయాలి. అదెంత త్వరగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత మంచిదంటున్నారు. అంతకు మించి స్వపక్షంలోని విపక్షం తయారవుట ఆయనకు ఇబ్బందిగా మారిందని దాన్ని అదిగమించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలంటున్నారు.

**NORTH EAST WEST SOUTH**

## పాదయాత్రలతో ప్రజల్లోకి!





ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు పాదయాత్రతో ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలను వింటున్నారు. ప్రభుత్వ తప్పిదాలను ఎండగడుతున్నారు. ప్రజలు ప్రభంజనంలా వచ్చుట వల్ల తెదేపా క్యాడరులోను నాయకుల్లోను క్రిందిస్థాయి కార్యకర్తల్లోను ఉత్సాహం కన్పడుతోంది. ఈ యాత్రను చూసి మరో నేత వై.యస్. జగన్ 'సిస్టర్' షర్మిల పాదయాత్రతో ప్రజలయొద్దకు వెళ్లారు. ఈ పాదయాత్ర 'అన్న' కోసమా? 'నాన్న' పథకాల నిర్విగ్న అమలుకోసమా? అన్న సందేహాలు ప్రజల్లో లేకపోలేదు. ప్రతిదానికి తగిన విధంగా ఆమె జవాబు ఇస్తారని వై.యస్.ఆర్.సి.పి.వారు భరోసాగా ఉన్నారు. రాబోవు రోజుల్లో ఈ పాదయాత్రలు ప్రజల్ని ఎంతగా ప్రభావితం చేస్తాయో, మరెంతగా తెదేపాకు, వైయస్ఆర్‌సిపికి ప్రయోజనకరంగా మారనున్నాయో వేచిచూడాల్సిందే!

***లోకోక్తి :*** **పువ్వుగాని, సీతాకోకచిలుకను గానీ రూపాన్నిబట్టి నిర్ణయించు కానీ, మనిషి విషయంలో మాత్రం అలా చేయకు - రవింద్రనాథ్ ఠాగూర్.**

సత్యమేంటో తెలిపేందుకు వెరవం! 6లో

**విశ్వాసుల, సేవకుల సొమ్ములతో పబ్బంగడుపుకుంటున్న బైబిల్ కాలేజీలు!**

**నెహెమ్యా నిర్మాణాలకు చారిత్రక రుజువు లభ్యం** 7లో

**బోధను తెలుగులో అనువదించేవారు... కనబడరేం?** 8లో

'షష్టిపూర్తి' క్రైస్తవులు జరుపుకోవచ్చా?

**చర్చిలు/గార్డెన్‌లు/కమ్యూనిటీ హాళ్లు పనికిరావా?** 10లో

బైబిలు ఎరుగుట, మరింత ఎరిగేందుకు ప్రశ్నించుటవల్లే లభిస్తుంది 'నిత్యజీవము'

**దేవుడు పక్షపాతా?!** 11లో



**ఇప్పుడాయన లేకున్నా..!** 9లో



**ఉత్తరాంధ్ర యూత్ రిట్రీట్** 10లో

**ప్రవచన ప్రభువు రాకడ సభలు** 10లో



**ట్రినిటీ లూథరన్ చర్చి మాజీ కోశాధికారి కుమార్ బాబును సన్మానించిన కాపర్లు** 11లో



**'పరవస్తు' రాసిన చెత్త రాతలు** 11లో



**12-12-12న విశాఖలో...?** 6లో **12-11-12న విజయనగరంలో...?** 12లో



**పాస్టర్ శివలాజరస్ తల్లి శ్రీమతి వంకా నాగరత్నం తొలి జ్ఞాపకార్థ కూడిక** 4లో



**బ్రదర్ అనీల్‌కుమార్ రాకున్నా.. లేకున్నా క్రైస్తవులను కదిలించిన యూత్ రిట్రీట్!** 8లో




**వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్న భీమిలీ ఆంధ్రాబాప్టిస్ట్ చర్చ్** 8లో



**ఎఐసిసి (విశాఖ) పునః ప్రారంభం!** 12లో

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




(మొదటి పేజీ తరువాయి....)

వెంబడిస్తున్నాము. ఆయనను గూర్చి బైబిలు నందు వ్రాయబడిన అనేక వచనాలపై సద్విమర్శలు, కువిమర్శలు చేయువారు కలరు. ఎవరైనా సరే బైబిలును చదువకుండా విమర్శించలేరు. విమర్శ చేయువారు, యేసుని ప్రేమించువారూ బైబిలు చదువుచున్నారు 'దేవునికి స్తోత్రము'.

ప్రేమించువారు చదువుచున్నారంటే ఆయనను మరెక్కువగా తెలుసుకొని, తమ జీవితాలను ఆయనకై అంకితం చేయుట కొరకేనన్నది నిర్వివాదాంశం. యేసుని ప్రేమించువారు బైబిలు చదువుట, అనేకులకు ప్రకటించుట సాధారణ విషయం. విమర్శకులు బైబిలు చదివితేనే గాని విమర్శించలేరు. కాబట్టి విమర్శించుటకైనా బైబిలు చదవాలి. విమర్శించే మిషచేతనైనా బైబిలును చదివింపజేస్తున్న యేసుక్రీస్తు ఆశ్చర్యకరుడే సుమా! ఆ విధంగానైనా క్రీస్తు ప్రకటింపబడుచున్నారు. అందుకు మనం సంతోషించాలి. విమర్శలకు తగు జవాబులు ఇచ్చేందుకు బైబిలును (యేసుక్రీస్తు) మరెక్కువగా మనం చదవాలి. అలా చదివి గ్రహించే అవకాశాన్ని ఇచ్చినందుకు మనం అట్టి వారిని ప్రేమించాలి. అట్టి విమర్శకుల కొరకు మనం ప్రార్థించాలి. సాత్వికముతో సమాధానాలు చెప్పి వారిని ఆలోచింపజేయాలి. వాక్యమనే విత్తనము వారి హృదయాలలో నాటువారిగా మన మాటలు, జవాబులు ఉండాలి. అలా మనచే నాటబడే ప్రతి విత్తనాన్ని ఫలింపజేయ సమర్థులు దేవుడేయని మనం గ్రహించుట మరి శ్రేష్టమైన సంగతి. ఆ నాటువారిలో మీరు, నేను తప్పక ఉండాలి. అప్పుడే గురువుకు (క్రీస్తు) తగ్గ శిష్యులము అనిపించుకొంటాము. క్రీస్తును పోలి నడుచుకోవడమంటే ఇదే సుమా! శరీరధారులుగా మరే విషయంలోను క్రీస్తును పోలి నడువలేము. ఏదైనా ఒక విషయంలోనైనా తొట్రిల్లుతాము. మనం లోకంలో ఉన్నాము. ఇక్కడున్నదంతయు శరీరాశ, నేత్రాశ, జీవపుడంభమని బైబిలు చెబుతుంది. అట్టి ఆశలు ఈలోకంలో అధికము కాబట్టి మనం దేవుని మహాకృప వలన లోకానికి అనుగ్రహించబడిన క్రీస్తునందు మన జీవితాలను భద్రము చేసుకొందాము.

**★ ఆయన మహిమ గల నామము నిత్యము స్తుతింపబడును గాక. సర్వభూమియు ఆయన మహిమతో నిండి యుండును గాక – ఆమెన్ ఆమెన్**

పై వచనం క్రీస్తుకు పూర్వం సుమారు 800 సంవత్సరాల క్రిందటిది. ఆ వాక్యం తర్వాత కాలంలో జన్మించిన మన ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో సంపూర్ణముగా నెరవేరింది. ఈవిషయం బైబిలు చదివే మనందరికి తెలిసిన విషయమే. యేసుక్రీస్తు అను నామము నేడు ప్రపంచమంతటా స్తుతింపబడుతుంది. దేశ భేదాలు లేవు, భాషా భేదాలు లేవు, ప్రాంతీయ తత్వాలు లేవు. ప్రపంచంలో ఆయనను స్తుతించువారు (క్రైస్తవులు) అత్యధికశాతం కలరు. క్రీస్తును వివరముగా, సంపూర్ణముగా తెలుసుకొనుటకు బైబిలు ఒక్కటే ఆధారము. అది సంపూర్ణ గ్రంథము. దాన్ని చదివి గ్రహించేందుకు ప్రపంచంలో గల అన్ని దేశాలందున్న క్రైస్తవులు ఏకీభవిస్తారు. అందునుబట్టి సంతోషిస్తుంటారు. అలా తామెరిగిన క్రీస్తును గూర్చి వారికి తెలిసింది వీరికి, వీరికి తెలిసింది వారికి ప్రకటించుకొంటుంటారు. తద్వారా ఒకరికి ఒకరు క్షేమాభివృద్ధి కల్గించుకొంటూ క్రీస్తునందు సకలాశీర్వాదాలు పొందుతుంటారు. అట్టి వారి జీవిత విధానాన్ని దగ్గరనుండి గమనించువారికి ఆ విషయం తేటతెల్లంగా కన్పడుతుంది. ఇది జగమెరిగిన నిజం. ఆ విధంగా అన్నిదేశాల క్రైస్తవులు క్రీస్తు కొరకు ఏకమై సువార్తలు ప్రకటించుచు లోకమంతా పయనిస్తున్నారు. ఆయన ప్రేమతత్వమును బట్టి క్రైస్తవులు లోకమును ప్రేమిస్తూ ఆయనను ప్రకటిస్తున్నారు. ఇది ప్రభువైన యేసుక్రీస్తు తన శిష్యులకిచ్చిన ఒకేఒక ఆజ్ఞ! కాబట్టి ఆయన ఆజ్ఞను నెరవేరుస్తూ క్రైస్తవులందరూ సువార్త ప్రకటిస్తున్నారు. ఆయన నామాన్ని బట్టి తమ కొరకు, అక్కరలు గల అనేకుల కొరకు తండ్రియైన దేవునిని వేడుకొంటున్నారు. ఆవిధంగా దేవుని జ్ఞానగ్రంథమని క్రైస్తవులు నమ్మే బైబిలునందు గల ప్రవచనాన్ని పరిపూర్ణం చేస్తున్నారు.

**★ అతనిని బట్టి మనుష్యులు తమ్మును తాము దీవించుకొందురు.**

ప్రభువు నామమును ఘనపరుచు క్రైస్తవులందరు ఆశీర్వదించబడుదురు. వారిని బట్టి అనేకులు ప్రభువుని తెలుసుకొంటూ తమ జీవితాలను ప్రభువు కొరకు మార్చుకొంటున్నారు. అలా జీవన విధానము మార్చుకొన్న క్రైస్తవులు క్రీస్తుకు సాక్షులుగా లోకంలో ఉన్నారు. మనమును వారి యందున్న వారమై క్రీస్తునందున్నాము. మన బ్రతుకుకాలం క్రీస్తుకు సాక్ష్యమిస్తుందని మనం గుర్తెరిగి భయభక్తులతో జీవించాలి. అనేకులకు క్రీస్తు ప్రేమను పంచి, ఆయన మార్గంలోకి నడిపించాలి. క్రైస్తవ లక్ష్యం అదే కావాలి. 'క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించని వారు క్రైస్తవులు కానేరరు'. మన బతుకుకాలంలో ఎన్ని ఆత్మలను తన కొరకు సిద్ధపరచారని ప్రభువు ప్రశ్నిస్తే జవాబు మనదగ్గరుండాలి. ఎన్ని ఆస్తులు కూర్చావని ప్రభువు అడుగరు. ఎన్ని ఆత్మలు సంపాదించారని అడుగుతారు జాగ్రత్త సుమా! ఆత్మలు కాచి లెక్క అప్పగించవలసిన వారే క్రైస్తవులు. మనకోసం దేవుడు వేసుకొన్న లెక్క , మన లెక్క సరిపోవాలి. ఏమాత్రం తక్కువగా లెక్క కనబడితే మనకు ఆయనిచ్చు పరలోకం దక్కదు. పరలోకం సంగతి తరువాత చూద్దాం.

ముందు మన జీవితం హాయిగా ఉంటే చాలు ఈ లోకంలో అనుకొంటే అది క్రీస్తుకు వ్యతిరేకం. ఆయన సువార్త చేయుట వలన మనము ఈ లోకంలో ఆశీర్వాదాలు పొందుచున్నాము. అవి ఆయన సువార్త ప్రకటింపబడుటకు వాడాలి. ఆయనను గురించి సువార్తను ప్రకటించేట్లు మనల్ని ఏర్పరచుకొనుట దేవుని ఉచిత కృప మాత్రమే. మన బ్రతుకు కాలమంతా ఆ కృపను నిలబెట్టుకొనుచు, మన తరువాత తరము కూడా నిలుబెట్టుకొనేట్లు వారిని క్రీస్తుకొరకు తీర్చిదిద్దాలి. అలాంటి క్రైస్తవ జీవితాలు గల్గినవారు ఆయనను ప్రకటింపబడుట వలన మాత్రమే ఆయన లోకానికి ఆశ్చర్యకరుడుగా కనబడతారు. ఆయనను ఆశ్చర్య కురునిగా నిరూపించు అనేక సంఘటనలు బైబిలునందు కలవు. అవి లోకులు నమ్మాలంటే ముందు మన జీవితం వారికి కొంతమట్టుకైనా ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. యేసుక్రీస్తును మనం ప్రకటింపకపోయినా ఆయన లోకానికి ఆశ్చర్యకరుడే.

ఆయన శకపురుషుడు. మానవ చరిత్ర క్రీస్తు శకము, క్రీస్తుకు పూర్వమని వ్రాయబడునట్లు ఆశ్చర్యకరంగా ప్రపంచాన్ని తన శకంలో నడిపిస్తున్న ఆయన 'ఆశ్చర్యకరుడు'. మన బ్రతుకు కాలం చెప్పాలన్నా, జన్మ, మరణ దినాలను చెప్పాలన్నా క్రీస్తుశకములోనే చెప్పాలి. ప్రపంచానికి వేరొక మార్గము లేదు. మానవ చరిత్రను ఇంతగా ప్రభావితం చేసిన , చేస్తున్న ఆయన 'ఆశ్చర్యకరుడు' కాదంటారా? ఆలోచించండి.

**★ ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడవు నీవే. జనములలో నీ ప్రభావమును నీవు ప్రత్యక్షపరచు కొనియున్నావు.**

నేటికి సుమారు 2750 సం॥ క్రితం అనగా క్రీస్తుకు పూర్వము సుమారు 750 సం॥ క్రితందైన పై దేవుని మాట నేటి దినాలలో మన జీవితాలలో ఎంత ఖచ్చితంగా నెరవేరిందో మనకు తెలుసు. క్రీస్తు శకము ద్వారా ఆయన తన ప్రభావమును లోకానికి చాటారు.

ప్రత్యక్షంగా మన కన్నులకు కనబడుతుంది. అటువంటి అధిక్యతను పొందుటకు ఆయన ఎటువంటి యుద్ధాలు, వ్యాపారాలు, మోసాలు చేయలేదు. కేవలం తండ్రియైన దేవుని ప్రేమించారు. దేవుని చిత్తాన్ని లోకాన జరిగించారు. దేవుని తత్వము తన బ్రతుకు కాలంలో శరీరధారిగా ఉంటూ చూపించారు. లోకానికి దేవుని ఔన్నత్యాన్ని చూపి చాటించారన్నది బైబిలు చదువువారికి తెలిసిన సంగతే.

**★ సూర్యుడు నిలుచునంతకాలము చంద్రుడు నిలుచునంతకాలము తరములన్నిటను జనులు నీయందు భయభక్తులు కలిగియుందురు.**

పరమ తండ్రియైన దేవాధిదేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును అనుసరించు వారిపై గల అపార ప్రేమను వ్యక్తపరచిన పై వాక్యాన్ని మీరు చదివి గ్రహించారని ఆశిస్తున్నాము. ఆయన రాజ్యాన్ని గూర్చిన మరొక వచనం మనందరి ఆధ్యాత్మిక మేలుకోసం.....

**★ సముద్రము నుండి సముద్రము వరకు నది మొదలుకొని భూదిగంతముల వరకు అతడు రాజ్యము చేయును.**

ప్రభువైన యేసుక్రీస్తు రాజుగా స్థాపించబడిన రాజ్యములో క్రైస్తవులందరూ పాలివారే. అందరూ ఆయన ప్రజలే. ఆయనే మనందరికి రాజు. ఆయన రాజ్యము ప్రవచన సారము. ఆ రాజ్యములో నాటి నుండి నేటి వరకే కాదు ఏనాటి వరకైనా ఉన్న క్రైస్తవులందరూ ధన్యులే సుమా! ప్రవచన నెరవేర్పు సారమైన రాజ్యవారసులము మనము. దానియేలు గ్రంథమందు చెప్పబడిన ప్రవచనం ఓసారి చదువుదాం...

**★ పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికి (క్రైస్తవులకు) గాక మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల పర్యంతము నిలుచును.**

బైబిలునందు గల పై దేవుని వాగ్దానమును యేసుక్రీస్తు బ్రతుకు కాలంలో నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదని, పరలోక సంబంధమైనదని చెప్పి, మరణాన్ని జయించి క్రీస్తు (అభిషిక్తుని)గా లేచి స్థాపించినపుడు నెరవేరింది. ఆ పరలోక రాజ్య వారసులే క్రైస్తవులని బైబిలు చదివి గ్రహించువారికి తెలుస్తుంది.

ఆ రాజ్య వారసులుగా జీవిస్తూ మనపై రాజుగా ఉన్న ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి బైబిలునందు వ్రాయబడియున్న ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను ప్రజలందరికి వివరింపబద్ధులము. ఆ విధంగా క్రైస్తవ జీవితము ప్రేమతో కూడినదైతే ఈ క్రింది వచనాన్ని మన బ్రతుకు కాలంలోనే నెరవేర్చువారమై దేవుని కృపను పొందుతాము. కృపకు పాత్రులగుటకు ప్రయత్నిద్దాం!

**★ ప్రభువా నీవు మహాత్మ్యము గలవాడవు, ఆశ్చర్యకార్యములు చేయువాడవు. నీవే అద్వితీయ దేవుడవు. " నీవు సృజించిన అన్యజనులందరును" వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదురు.**

పై వచనాన్ని భయభక్తులతో మన బ్రతుకు కాలంలో నెరవేర్చాలని ఆశిద్దాము – ఆమెన్ (అట్లవును గాక)

**'క్రైస్తవనాడు' పేపర్లో ప్రతిపేజీ వాక్యము ద్వారా దేవుని ఎరుగుటలో విలువైనది, మేలైనది. - పాఠకులు మరియు సేవకులు.**

## భాషను గూర్చి...

- 'భాష్'నుంచి భాష ఏర్పడింది.
- భాష్ అంటే భాషించడం.
- భారతీయులు భాషను వాక్‌దేవతగా భావిస్తారు.
- ప్రపంచంలో దాదాపు అయిదు వేల భాషలున్నాయి.

## తెలుగు భాషను గూర్చి...

- జనని సంస్కృతంబె ఎల్లభాషలకు అనేది ఒకప్పటి మాట.
- పూర్వం తెలుగు కూడా సంస్కృతంనుంచే పుట్టిందని భావించేవారు.
- తెలుగు ద్రావిడ భాష.
- తెలుగుకు ఆర్యభాషలతో సంబంధం లేదని ఆధునిక కాలంలో నిరూపితమైంది.
- మొదటి తెలుగు చరిత్ర మహాసభలను లండన్‌లో 2012 జూలైలో నిర్వహించారు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి : 7 సంచిక : 3,4 2012 సెప్టెంబర్ 16-30 & అక్టోబర్ 1-15



# నీతులు ఎవరికి?!

లోకంలో మనమనేక సార్లు నీతులు చెప్పేవారిని చూస్తుంటాం. ఒక్కోసారి మనమూ చెప్తుంటాం. నీతులు చెప్పుటన్నది పాస్టర్లకు, మాబోటి పత్రికాధిపతులకూ తప్పనిదే! ఎవరైనా నీతులు ఎదుటివారికి చెప్పాల్సిన సమయంలో చెప్పాల్సిందే గాని అలా చెప్పే నీతిని చెప్పేవారెంత మట్టుకు ఆచరిస్తున్నారన్నదే ప్రాముఖ్యం. తాము ఆచరించలేని, ఆచరింపశక్యం కాని నీతిని ఎదుటివారికి చెప్పే వారు 'వేషధారులు'. అట్టి వారు వారి వేషధారణతో, తీయని మాటలతో సమాజాన్ని కొన్నాళ్లే మోసగించగలరు. ఏదోనాడు వారి బ్రతుకు బట్టబయలు కాక మానదు. ఇప్పటికే అలా బయల్పడి సమాజానికి మొఖం చూపించలేని వారు మనకెందరో తారస పడుతుంటారు. ఇంకొందరైతే తమ బ్రతుకులు సమాజంలో ఛీదరించబడినా, ఎరిగిన వారందరితోనూ ఛీత్కారాలు పొందుతున్నా తగుదునమ్మా అంటూ ఎటువంటి సిగ్గూ, లజ్జా లేకుండా తిరుగుతుంటారు. తమ బ్రతుకులు మోసపూరితమైనవైనా, వ్యక్తిగత, కుటుంబసాక్ష్యాలు అసలే లేకున్నా దేవుని సేవకులమంటూ చెప్పుకుంటారు. అలాంటి వారు ఈ మధ్య కాలంలో ఎక్కువౌతున్నారని వినికిడి. క్రైస్తవేతరుల్లో అలాంటివారుంటే వారిని అసహ్యించుకుంటూ సమాజాన్నుండి వెలివేస్తుండుట అనేక సార్లు చూస్తుంటాం లేక వింటుంటాం. మరి క్రైస్తవులమని చెప్పుకుంటూ తిరుగుతున్న అట్టి వారిని ఏం చేయాలి? ఆలోచించండి! అట్టివారు అసలు క్రైస్తవులే కాదు. క్రైస్తవులన్పించుకొంటున్నవారని గ్రహించాలి. ప్రతి దినం బైబిలు చదువుతామంటూ, బోధకులమంటూ అటువంటి బ్రతుకులు బ్రతికేవారిని ఏమనాలి? వారు బైబిలు చదువుట, నీతి బోధలు భోదించుట ఎవరికోసం? వారి జీవితాలనే ప్రభావితం చేయలేని వారి నోటి మాటలు, వారి చేవ్రాతలు ఎవరిని బాగు చేస్తాయి? క్రైస్తవులకు మరికఠిన తీర్పు కదా?! ఆలోచించాలి. దేవుని ఉగ్రత అట్టి వారిపై కుమ్మరించబడి తమ బ్రతుకులను, కుటుంబ సాక్ష్యాలను నాశనం చేసుకుంటున్నారు. అట్టివారు అంతకంతకు చెడిపోతూ యదార్థంగా సేవచేస్తున్న వారిపై నిందలేస్తూ మరింత దేవుని ఉగ్రతను సమకూర్చుకుంటున్నారు. దేవుడు వారికి నొప్పి కల్గిస్తున్ననూ గ్రహింపకున్నారు. నాశనమే అట్టి వారికి తగును. అందుకోసమే వారి ప్రయాస అన్నట్లు వారి జీవితాలు నిర్వీర్యంగా ఈ లోకంలో గడుస్తుంటాయి. కాబట్టి అట్టివారిని మీరు సులువుగానే పోల్చగలరు. మీకు ఎదురైతే జాగ్రత్త సుమా! మీ కుటుంబసాక్ష్యమేంటని ప్రశ్నించండి!!

(....ఇది మునుపటిదే ! పాఠకుల కోరికపై మరలా రిపీటైంది!!)



★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

## నామకార్థానికా దేవుడు?

తల్లి గర్భంనుండి బయటకు వచ్చిన బిడ్డను చూచిన వారందరూ ఆ బిడ్డ అలా ఉన్నాడు, ఇలా ఉన్నాడని అనుకొనుట చూస్తుంటాం. ఆ శిశువును ఎంతో జాగ్రత్తగా చూడాలన్న ప్రేమ కన్పరుస్తారు. భవిష్యత్‌లో ఏలోటూ లేకుండేట్లు ప్రతీ విషయంలో ఎన్నో ప్రణాళికలేస్తారన్నది జగద్విదితం. కాని ఆ శిశువుకి తన తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలియదు. ఆ శిశువు నవ్వుతుంటే ఆ తల్లిదండ్రులు ఎంతో మురిసిపోతుంటారు. ఆ శిశువు కోరికలను తీర్చుటకై ఎంతో ప్రయాసపడుతుంటారు. తద్వారా వారెంతో ఆనందం పొందుతుంటారు. వారి కోరికలను కూడా వదిలి వారి బిడ్డ కోరికలను తీర్చుటకు ఆరాటపడుతుంటారు. అలాగే భూమ్మీద పుట్టిన ప్రతి మనిషికి కోరికలు అనేకంగా ఉంటాయి. వాటిని పొందుటకు అనేక శ్రమలు పడుతుంటారు. అది పొందకపోతే, పొందిన వాటితోనే జీవితాన్ని గడిపేస్తారు. స్థిరపడి ఒక స్థాయికి వచ్చిన తరువాత వారికి పెళ్ళి, పిల్లలు. ఆ పిల్లలను పెంచుటలో అనేక విధములైన జాగ్రత్తలు. వారిని మంచి స్థితిలో చూడాలని ఆశలు. ఆ పిల్లలు స్థిరపడిన తరువాత వారిమీద ఆదారపడి, ఉన్న కొద్ది జీవితాన్ని జీవించటం. అటూ తరువాత వారికి మరణం సంభవించి ఈ లోకంలో తమ జీవితాన్ని చాలించి వెళ్ళిపోతారు. వారు మరణించిన తరువాత సంతాప సభలు చేస్తూ, కుటుంబ సభ్యులు రెండుమూడు రోజులు గుర్తుంచుకుంటారు. తరువాత ఎవరి పని వారిది. ఇది తరతరాలుగా జరుగుతున్నదే. ఇందుకేనా మన జన్మ? తరతరాలుగా ఇలా జీవించుటకేనా? అలా ఎన్నటికీ కాకూడదు. శిశువు పుట్టక మునుపు తల్లి గర్భంలో దేవుడే ఆధారం. బిడ్డలు పెరిగి పెద్దైన తర్వాత జీవించే జీవితంలో మాత్రం 'దేవుడు' అన్న పదానికే అనేకుల్లో చోటులేకుండుట చూస్తుంటాం. యేసుని నమ్మిన వారనేకుల్లో సహితం దేవునిపై ఆధారపడటం అంతగా కన్పడదు. నామకార్థానికే వారికి దేవుడు. ఇది దేవునిపై ఆధారపడుతూ జీవిస్తున్న వారికి కొంత బాధగా ఉంటుంది. మీరూ కూడా ఆలోచించాలి! మీ జీవితంలో 'దేవుడు' అన్న పదానికి ఎంత విలువుంచారో? ఎంత వరకు ఆధారపడ్డారో? గర్భంనుండి ఎంతో జాగ్రత్తగా బయటకు తీసిన దేవుడు మనలను జీవితాంతం జాగ్రత్తగా చూడరా? గ్రహింపులోపంవల్లే ఈ కొద్ది జీవితాన్ని గొప్పగా మలచాలని ప్రయాసపడుతూ మన:శాంతిని కోల్పోయేవారెందరో కన్పడుతుంటారు. ఇది వారి సుఖజీవనానికి వారినే ఉత్తరవాదులు చేస్తుందనుట నిజం కాదంటారా? అవుననే చెప్పాలి. ఎంత డబ్బున్నా సుఖంగా జీవిస్తున్నారని చెప్పలేరు. అన్ని ఎదుటే ఉంటాయి. గాని మన:స్పూర్తిగా తినలేరు. ఈలోకంలో చరస్థిరాస్తులు ఎన్నున్నా అనేకులకు వాటిని అనుభవించే అవకాశం ఉండకపోవుట చూస్తున్నాం. దానిక్కారణం ఆరోగ్యం లేక మరేదైనా కావచ్చు. ఈలోకంలో చరస్థిరాస్తులకై వెంపర్లాడనివారు దేవునిలో ఎంతో సంతోషంగా ఎదుగుతుంటారు. పైన చెప్పుకున్నట్లు అన్నీఉన్నా కూడా ఏమీ అనుభించలేనివారు తమ కున్న చరస్థిరాస్తులను దైవాశీర్వాదంగా చెప్పుకొనుట అనేక సార్లు వింటుంటాం. ఇది ఆశీర్వాదమా?! అన్నీ ఉండి అనుభవించే స్థితి లేకపోతే దానిని దేవుడు ఆశీర్వాదమనలేదు. ఏదీ లేకపోయినా కుటుంబం యావత్తూ ప్రార్థనచేస్తూ సంతోషంగా భోజనం చేయుట ఆశీర్వాదమని దేవుడు తన గ్రంథంలో వ్రాయించారు. లోకంలో మన జీవన విధానం ఎలా ఉండాలోనన్నది తెలిపేందుకు అవసరమైన ప్రతీ మాట దేవుడు బైబిల్లో వ్రాయించారు. మనం వాటిని అనుసరిస్తే చాలు. మన బ్రతుకులు ఆనందంగా ఆశీర్వాదకరంగా ఉంటూ లోకస్థులకు మాదిరిగా కన్పడతాయి. ఇది క్రైస్తవులందరూ ఎరుగుట అవశ్యం.

★ **మీరును మీ దేవుడైన యెహోవా మిమ్మునాశీర్వదించి మీకు కలుగజేసిన మీ కుటుంబములును మీ దేవుడైన యెహోవా సన్నిధిని భోజనముచేసి మీ చేతి పనులన్నిటియందు సంతోషింపవలెను.**

దేవుడు ఆశీర్వదించి మనకు కలుగజేస్తున్నది కుటుంబమని పై వాక్యం నిర్ద్వందంగా తెలుపుతుంది. కాబట్టి దైవాశీర్వాదమైన 'కుటుంబమును' తృణీకరించకండి. ఆశీర్వాదమంటే 'కుటుంబము.' పై వాక్యంలో వలే ఉండేందుకు కుటుంబంలో ప్రతీవారు ప్రయత్నించాలి. 'కుటుంబము' అలానే ఉండాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C
Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

**Head Office :** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
**Branches : MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

# మా సంఘానికి రండి!



## చాకిరేవు

-ఎడిటర్

నేటి దినాల్లో అనేకమంది కాపర్లు సువార్త చేయుట మర్చేపోయినట్లు కన్పడుతోంది. ఇది క్రీస్తు మనల్ని నమ్మి అప్పగించి చేయమన్న పనిని చేయకపోవడమే. ఇది చాలా బాధాకరమే గాక కడు శోచనీయం. ఎవరికైనా సువార్త చేయుటే తమ జీవన విధానంకావాలి. నిజ సేవకుల లక్షణమిదే కావాలి. సువార్త చేయుట మరిచిన వారు క్రీస్తు ద్రోహులే సుమా! తండ్రియైన దేవుడు 'ఈయన మాట వినుడి' అని, తల్లియైన మరియ ఆయన చెప్పునది చేయుడి అని యేసుని గురించి చెప్పారు. ఆ మాటలు బైబిల్లో వ్రాయబడి సాక్ష్యంగా ఉన్నాయి. వాటిని ఆనాడు యేసు శిష్యులు సంపూర్ణంగా అమలుపర్చి మహిమపర్చబడ్డారు. 'అందుకు తార్కాణంగా వారి పేర్లు చెప్పకుండా బైబిలు బోధించువారు లోకంలో ఎవరూ లేరు'. ఇంకా చెప్పాలంటే వారి పేరు మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్త అంటూ శిష్యుల పేర్లు పలుకకుండా యేసును గురించి చెప్పుట అసాధ్యం. ఆలోచించు వారికి ఇదెంతో గొప్ప విషయంగా కన్పడుతుంది. వారి తర్వాత పౌలు, స్టెఫన్, తిమోథీ తదితరుల పేర్లు తలచకుండా బైబిలు బోధలు ఎవ్వరూ ముందుకు తీసుకెళ్లలేరు. ఎందుకంటే వారందరూ యేసు మాటలను సంపూర్ణంగా ఆచరించారు. వారిలో కొందరు యేసును చూచినవారు. మరికొందరు చూడనివారు. వారి వారి క్రియలను బట్టి దేవుడు బైబిల్లో వారికి మహిమ నిచ్చారు. వారికి యేసు మాదిరి. యేసుకి తండ్రియైన దేవుడు మాదిరి. అపోస్తలులు మనకు మాదిరి. దేవునికి యేసు, యేసుకి అపోస్తలులు మరియు నాటి శిష్యులు, ఆ శిష్యులు మనకు మాదిరి. మనం మన తదనంతరం వారికి మాదిరి. ఇలా లోకమున్నంత వరకూ ఈ ఒరవడి అప్రతిహతంగా కొనసాగాల్సిందే. ఇది దేవుడు పెట్టిన క్రమం. ఆ క్రమంలో వెళ్తున్న వారందరికి తండ్రియైన దేవుడు కుమారుడైన యేసుక్రీస్తు సహాయకులే గాక స్థిరపరచి నడిపిస్తారు. ఈ లోకంలో మనల్ని మహిమపర్చువారు కూడా ఆ తండ్రి కుమారులే. ఆనాడు యేసు శిష్యులు పొందిన మహిమే నేడు శిష్యులమైన మనం కూడా పొందగలం. అందుకు ఆయన మాటలు విని ఆచరిస్తే చాలు. నేడు అనేకమంది కాపర్లు యేసు చేయమన్న సువార్తను ప్రక్కన పెట్టేశారు. సువార్తంటే క్రీస్తునెరుగని వారికి ఆయన జనన, మరణ, పునరుత్థానములను గురించి చెప్పుటే అని బైబిలు చెబుతుంది. సంఘాల్లోనున్న వారికి యేసుక్రీస్తుని గురించి చెప్పుటంటే వారిని మరింత బలపర్చుటయేనని గ్రహించాలి. దినాలు గడుస్తున్న కొలదీ వారు యేసుని గురించి తెల్సుకుంటుంటారు. కాబట్టి అది సువార్త కాజాలదని గ్రహించుటే విజ్ఞుల లక్షణం. యేసుక్రీస్తుని ఎరుగని వారికి ఆయన గురించి చెప్పుటే సువార్తంటే. కావున క్రీస్తు నెరిగిన అబ్రహాము సమూయేలు తదితర క్రైస్తవ పేర్లున్న వారికి, లేక ఇతర పేర్లున్న మాబోటి క్రైస్తవులకు చెప్పుట సువార్త కానేరదు. క్రైస్తవేతరులకు క్రీస్తును అవసరమైనంత వరకే ప్రకటిస్తూ వారి ఆలోచనలు కీస్తుని గురించి యోచించేలా చేయాలి. వారు యేసుని గురించి చర్చించేలా చేయాలి.

క్రైస్తవేతరులు క్రీస్తును గురించి మరిన్ని వివరాలు అడిగితే వాటికి జవాబులిస్తూ క్రీస్తు కొరకు వారిని మలచాలి. అందుకు ఎంతో ఓర్పు, సహనం కావాలి. ఇలా అందరూ యేసుని ఎరిగేట్లు చేయాలి. అందుకు మనందరిలో ముందుగా దేవుని ప్రేమ నింపుకొంటుండాలి. ఆ ప్రేమే మనల్ని ఇతరుల వైపు నడుపుతుంది. మన మాటలు విన్న వారిని ఆలోచింపజేస్తుంది. తద్వారా వారూ ఓ నాటికి క్రైస్తవులైయేందుకు అవకాశముంటుంది. అందుకు మనం చేయాల్సిందల్లా వారి హృదయాల్లో క్రీస్తు వాక్యమనే విత్తనాన్ని నాటాలి. తగిన సమయమందు దేవుడే ఆ విత్తనం మొలకెత్తినట్లు చేయగలరు. ఆ విత్తనానికి తగిన శరీరాన్ని దేవుడే ఇస్తారని కూడా వాక్యం మనకు బోధిస్తుంది. అలా చేస్తున్న వారే క్రైస్తవులు... క్రీస్తు శిష్యులు. వారందరూ మహిమ పర్చబడి మహిమనుండి అధిక మహిమకు పాత్రులుగా లోకంలో కన్పడతారు. అందుక్కారణం.. వారు యేసు చెప్పింది విని, గ్రహించి, ఆచరించారు గనుక. క్రైస్తవులైన వారందరిపైనా ప్రభువు అట్టి బాధ్యతనుంచారు. ఆయన కాడి సుళువు. ప్రియులారా! మీరు మోస్తున్నారా? లేదా? ఈ లోకంలో జీవించి ఉండగానే ఆయన చెప్పిన పని చేయాలి. తద్వారా అనేకులను రక్షణ మార్గానికి నడిపించాలి. ' యేసుని నమ్ముటంటే మతం, జాతి, కులం మారుట కాదని కేవలం మీ మనస్సు మారుటేనని ఘంటాపథంగా చెప్పగలగాలి'. దేవుడు మనల్ని నమ్మి అప్పగించిన బాధ్యత ఇదే సుమా!

సేవకులారా! యేసు మాట ప్రకారం క్రైస్తవేతరులకు సువార్త ప్రకటించుట మాని, మీ తోటి సేవకుని దగ్గర యేసుని ఎరుగుచున్న క్రైస్తవుల దగ్గరకు వెళ్ళుట ఎంత వరకు సమంజసం. ఒక వేళ వెళ్లినా మా సంఘానికి రండి అన్న ధౌర్భాగ్యపు పలుకులు పలుకకండి. మీకై మీరు ఆత్మలను రక్షించుటకు ప్రయాసపడండి. అలా ప్రయాసపడితే వారు దేవునిచే ఆకర్షింపబడి క్రీస్తును ఎరుగుతారు. ఎవరైనా నీవు నడుపుతున్న సంఘమనే స్థలానికి వచ్చి, నీ దగ్గర ఉన్న వారిలో ' నీవు ' ప్రభువు దగ్గరకు నడిపించావు అని ప్రశ్నిస్తే ఏం జవాబు చెప్తావు? ఎవ్వరూ లేరు బ్రదర్! అందరూ వేరే స్థలాల్లో, వేరే సేవకులదగ్గర కెళ్తున్నవారే. ఇప్పుడు నా దగ్గరకొచ్చారు అంటావా? ఆలోచించు. నేను సువార్త ప్రకటించి ఈ కుటుంబాన్ని ప్రభువు చెంతకు నడిపించాను, అంతకు ముందు వీరికి యేసంటేనే తెలియదు అన్న ఘనమైన సాక్ష్యము కలిగున్నావా? ఇప్పటికీ నీ జీవితంలో అటువంటి సాక్ష్యం ఒక్క కుటుంబం గురించైనా లేకుంటే ఇప్పటినుంచైనా ప్రయత్నించు. వేలాది ఆత్మలను నిన్నొక్కడినే దేవుడు రక్షణలోకి నడిపించమన్లేదు! ఈ లోకంలో ఒక్క ఆత్మ మారితే చాలు. పరలోకంలో దేవుడు సంతోషిస్తారంటోంది బైబిల్. ఇదెంతో వింతగా అన్పిస్తుందా? అయితే ఈ వివరణ నీ కోసమే... ఈ లోకంలో సుమారు 800 కోట్లమంది జనాభా అనుకో! అందు సుమారు 400 కోట్లమంది క్రైస్తవులున్నారనుకో! ఒక్కరు మరొకరి మార్పునకు దేవుని చేతిలో సాధనంగా వాడబడితే అందరూ క్రైస్తవులయ్యేవారే కదా! ఆలోచించు. అదెప్పటికి జరిగెనో?! ఇప్పటికైనా సేవకులు సువార్త చేసేందుకు క్రైస్తవేతరుల దగ్గరకెళ్తేచాలు. తగిన సహాయం దేవుడే చేసి వాక్యం విన్న అందరినీ యేసుక్రీస్తు దగ్గరకు ఆకర్షించగలరు. అదిప్పుడే జరగాలని నా ఆకాంక్ష కూడా! ప్రియ సేవకులూ మీరేమంటారు?

ప్రియకాపరీ... నీ సాటి కాపరికి దేవునిచే అప్పగించబడిన దేవుని పిల్లల (క్రైస్తవుల) యొద్దకు వెళ్లకుంటే మేలు! క్రైస్తవేతరుల యొద్దకెళ్లి 'సువార్త ' చేయు. లేని యెడల నీవు చేసినట్లే నీకు చేయబడుతుంది. తద్వారా కాపర్లమధ్య ద్వేషం పెరుగుతుంది. ఐక్యత లోపిస్తుంది. ఇది ఇప్పటికే అనేక చోట్ల కన్పడుతుంది. పైకి మీరు ఒకరియందొకరు ఐక్యతను కన్పింపజేసినా లోపలున్న ద్వేషాగ్ని మిమ్మల్ని దహించేస్తుంది. మీలో ఐక్యత లేకుండుటకు పైన నేను చెప్పిన కారణాలు కొన్నే సుమా! 'ప్రేమైక్యతలు లేని వారు దేవుని మహిమ పరచలేరు. సేవాపరిచర్యలకు పనికిరారు '. మీకు దగ్గరగానున్న కాపర్లందరితో సఖ్యతగా ఉండండి. సువార్తను ఐక్యంగా కలిసి మెలసి ప్రకటించండి. ఇది దేవుని చిత్తం. ఆచరించి ఆశీర్వదింపబడండి.




# పాస్టర్ శివలాజరస్ తల్లి శ్రీమతి వంకా నాగరత్నం తొలి జ్ఞాపకార్థ కూడిక

పాస్టర్ శివ లాజరస్ తల్లి శ్రీమతి వంకా నాగరత్నం గతేడాది ప్రభవునందు నిద్రించిన సంగతి పాఠకులకు విధితమే. జ్ఞాపకార్థ కూడికను శివలాజరస్ తమ 'సియోను మందిరం'లో జరిపారు. సంఘ విశ్వాసులు, హితులు, సన్నిహితులు బంధువులూ పాల్గొని శ్రీమతి నాగరత్నంతో తమకున్న జ్ఞాపకాన్ని పంచుకున్నారు. ఆమె తన కుమారుని ప్రభువులోకి నడుపుటకు పడిన ప్రయాస ఎంతో గొప్పదన్నారు. అందుకనుగుణంగానే పాస్టర్ శివలాజరస్ సేవా పరిచర్యను కొనసాగిస్తు న్నారన్నారు. సేవలో ఆయన శ్రీమతి సహకారం ఎంతైనా ఉందన్నారు. పాస్టర్ శివలాజరస్ దంపతులు బైబిల్ విషయాలను ఎరుగుటకు ఎంతో ఆసక్తి కన్పరుస్తారని సాక్ష్యమిచ్చారెందరో. ఈ జ్ఞాపకార్థ కూటమిలో రెవ. ప్రసాద్ ప్రసంగించారు. 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ కనకరాజు పాల్గొన్నవారిలో ఉన్నారు. తన తల్లి జ్ఞాపకార్థం పాస్టర్ శివ లాజరస్ 'నాలుగు గిన్నెలు' గల 'స్టీలు క్యారేజీలు' వచ్చిన వారనేకులకు ఇచ్చారు. మన ఎడిటర్‌ను ఆయన 'అన్నా' అని ఆప్యాయంగా పిలుస్తారు. నాడు క్యారేజీతోబాటు, మన ఎడిటర్ బ్రదర్ కనకరాజుకు బట్టలూ పేటారు పాస్టర్ శివలాజరస్ దంపతులు. పాస్టర్ శివలాజరస్‌ను గురించి ఎడిటర్ ఎప్పుడు ఓ సాక్ష్యమిస్తుంటారు. అదేదనగా... తాను పాస్టర్ అయ్యుండి, సంఘాన్ని కలిగుండి, 'లోకంలో' ఏలోటూ లేని స్థితి కలిగున్నా, బైబిల్ సంగతులు ఎరుగుటలో పాస్టర్ శివలాజరస్‌కున్న ఆసక్తి అనేకుల్లో చూడలేమన్నారు. ఏమీ లేకున్నా బైబిల్ ఎరుగుటలో శ్రద్ధ కన్పరచని వారెందరో. అదే వారికి అన్ని ఉంటే ఇంకేం శ్రద్ధ కన్పరుస్తారన్నారు. అందుకు భిన్నంగా అన్నీ ఉన్నా, బైబిల్ సంగతులు ఎరుగుటలో పాస్టర్ శివలాజరస్ చూపే ఆసక్తి రాబోవు రోజుల్లో ఆయన్ని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్తుందన్నారు ఎడిటర్. ఆయన తల్లి తన బిడ్డ ఓ గొప్ప సేవకుడవాలని ఆశించేవారని తెలిసింది. ఆమె ఉన్నప్పుడే సేవకునిగా పాస్టర్ శివలాజరస్ వాడబడుట దేవుడామె ప్రార్థనకిచ్చిన జవాబులు. ఇప్పుడామె లేకున్నా ఆమె కోర్కె బలీయంగా ప్రభువు కృపచే తీర్చబడుతోంది. అందుకు సంఘస్తుల, స్నేహితుల ప్రార్థనా సహకారాలూ తోడ్పాటుగా నిలవాలి.









**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!**

**అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

❑ దేవుని ఉద్దేశం వాక్యరూపాన ఒకలా ఉంటే, అనేకులు అందుకు విరుద్ధంగా దాని భావాన్ని మరోకలా చెబుతున్నారు.

❑ అందు గొప్పవారుగా పిలువబడే బోధకులు ఉన్నారు. ❑ దైవోద్దేశాలు అర్థంగావాలంటే బైబిల్లోగల అందుకు సంబంధించిన వాటన్నిటిని ఒక చోటికి తెచ్చి చదివి గ్రహించాలి.

మనందరికి వాక్యం పట్ల ఆసక్తి ఉండాలి. దేవాసక్తే మనల్ని సక్రమ మార్గాన నడుపుతుంది. నిర్భయ జీవితాన్నిస్తుంది. దేవునికి మంచి సాక్షులుగా, ఆధ్యాత్మికతగల కుటుంబంగా లోకానికి మనల్ని కనబరుస్తుంది. ఈ లోక యాత్రానంతరం మనల్ని దేవుని చెంతకు చేరుస్తుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'.

పాఠకులకు ఓ విన్నపం!

'క్రైస్తవనాడు'లో తొలిపేజీ మొదట్లోనే మన ప్రభువైన యేసుక్రీస్తుని బైబిలునుబట్టి అనేక నామములతో వర్ణించుట మీరెరుగుదురు. రాష్ట్ర చరిత్రలో అలా వర్ణించే పేపరు ఇంకేదీ లేదన్నది నిజం. ఆ వర్ణనలో బైబిలు, లోకంలో జరిగిన జరుగుతున్న వాటిని ఉపమానాలుగా చెబుతామేగాని ఇతరుల గ్రంథాల జోలికి మాత్రం వెళ్లుటలేదు. అలా వెళ్లి సరిపోల్చుట వాక్యవ్యతిరేకం. అందుకే వెళ్లం. అలాగే లోక వార్తలు పక్షపాతం లేకుండా పాఠకులకు చేరవేస్తున్నాం. ఇంకా ఎడిటోరియల్ మరియు మా కుటుంబీకులు వ్రాసినవన్నీ లేఖనానుకూలంగా ఉంటూ బైబిల్‌ను మరింత సుళువుగా నేర్చుకొనేందుకు ఉపకరిస్తాయన్నది నేనిస్తున్న భరోసా. మీకే ప్రశ్న లేక సందేహమొచ్చినా తప్పక ఉత్తరం వ్రాయండి. అందువల్ల అందరికీ తెలిసేట్లు ఆయా విషయాలపై మరింత వివరణలిస్తాం. దైవ వాక్య సారాంశం అంతకు ముందు మీరు విన్నది తప్పని ఎరిగిన తర్వాత దాన్ని విడిచేందుకు సంకోచించకండి. 'సత్యము' తెలిసిన తర్వాత అబద్ధాన్ని వీడుట శ్రేయస్కరం. మీరు ఎరిగిన సత్యాన్ని మరనేకులకు చేరవేయాలని కోరుతున్నా. తద్వారా క్రీస్తు వాక్య పరిమళాలు వెదజల్లుటలో మనమంతా పాలివారమవుతాం. 'క్రైస్తవనాడు'కు అలా సహకరించండి చాలు! అదే మీరు మాకిచ్చిన కానుక. 'క్రైస్తవనాడు' కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం. ఇది మా ఆశ. ఆశపడే ప్రాణాన్ని తృప్తి పరుస్తానన్న దేవున్ని కలిగున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'. మీరిచ్చే 'కానుక'ను బహిరంగంగా అనగా తీసుకున్న వారికేగాక, వారి ప్రక్కనున్న వారికీ తెలిసేట్లు ఇవ్వండి. గుప్పిటమూసి ఇచ్చే అలవాటు క్రైస్తవుల్లో చాలామందికి ఉంది. అలా ఇచ్చుట తప్పు. అది 'కానుక' అవదు. అది 'ధర్మము'. ధర్మము చేయునప్పుడు రహస్యంగా చేయాలని ప్రభువుచెప్పారు. కానుకకు ధర్మానికి చాలా వ్యత్యాసముంది. 'క్రైస్తవనాడు' ఈ విషయం తొలినాళ్లనుంచే ప్రచురించింది. ఎందరో దాన్ని బట్టి మారారు. కానుకను బహిరంగంగా ఇవ్వడం నేర్చుకున్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'. వాక్యంలో ఉన్నదున్నట్లు చేస్తే చాలు. జీవితాలు మారతాయి. మనమార్పుకు అవసరమైనవన్నీ రాయించారు దేవుడు. ఆయన ఏదీ మరువలేదు. మరచిపోతే దేవుడెట్లవగలరు. అందువల్ల దేవుడు రాయించినదే మనకు ప్రామాణికం.

- బ్రదర్ వైకెయార్






➤ మనిషి కన్ను 17వేల రంగుల్ని స్పష్టంగా చూడగలదట.


- ➤ అమెరికాలో కంటే చైనాలో ఎక్కువగా ఇంగ్లీష్ మాట్లాడతారు.
- ➤ నూటికి అరవై శాతం మంది స్త్రీలు మేకప్ లేకుండా అడుగు బయట పెట్టరు.
- ➤ షార్క్ చేపలు వంద సంవత్సరాలు బతుకుతాయి.
- ➤ క్లీవ్‌లాండ్, ఒహియోలో లైసెన్స్ లేకుండా ఎలుకల్ని పట్టడం మహా నేరం.
- ➤ ఐలాండ్, అంటార్కిటికా, గ్రీస్‌లాండ్‌లలో చీమలుండవు.
- ➤ నత్తలకు నాలుగు ముక్కులుంటాయి.
- ➤ వైట్ అనే పక్షి గంటకు 95మైళ్ల వేగంతో ప్రయాణం చేస్తుంది.




➤ 75 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి ఇరవై మూడు సంవత్సరాలు నిద్రకే సరిపోతాయి.

- ➤ టన్ను బరువు ఎత్తే శక్తిని మన గుండె గంటలో ఉత్పత్తి చేయగలదు.
- ➤ ఆవు తన జీవిత కాలంలో 2లక్షల గ్లాసుల పాలు ఇస్తుంది.
- ➤ ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వచ్చే అవకాశం ఉన్న వ్యాధి దంతక్షయం.

➤ మామిడిపళ్ల రుచి భారతీయులకు మూడు వేల ఏళ్లుగా తెలుసు. మిగతా ప్రపంచానికి ఆ పండు 3-4 వందల ఏళ్ల నుంచి మాత్రమే తెలుసు.



- ➤ బొద్దింకలు తినలేని ఒకే ఒక్క ఆహార పదార్థం దోసకాయ.
- ➤ భూమి మీద అతి ఎక్కువ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని కలిగినవి ఎలుకలు. ఒక ఏడాదిలోపల ఒక జంట ఎలుకలు 15వేల ఎలుక పిల్లలను ఉత్పత్తి చేస్తాయి.
- ➤ మనిషికి ఉన్న రెండు ఊపిరితిత్తుల్లో కుడి వైపు దానికంటే ఎడమవైపుది చిన్నదిగా ఉంటుంది.
- ➤ ప్రతి దేశానికి మూడో నాలుగో సరిహద్దు దేశాలు ఉండటం మామూలే. కానీ చైనా ఏకంగా 15 సరిహద్దు దేశాలను కలిగి ఉంది. తొమ్మిది సరిహద్దు దేశాలతో సూడాన్ రెండో స్థానంలో ఉంది.
- ➤ చల్లని నీరు కంటే వేడి నీళ్లు ఎక్కువ బరువు ఉంటాయి.



➤ బాగా ఉడికిన గుడ్డును నేలపై పెట్టి తిప్పొచ్చు. అదే ఉడికించని గుడ్డు అయితే అలా తిరగదు.

- ➤ గినియా దేశపు పందులకు, కుందేళ్లకు చెమటపట్టదు.
- ➤ ఒకరి వేలిముద్రలతో ఒకరికి పోలిక లేనట్టే నాలుక ముద్రలు కూడా వేర్వేరుగా ఉంటాయి.
- ➤ గంటకు పైగా ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని వింటే చెవిలో 700 బాక్టీరియాలు తయారవుతాయి.



➤ జిరాఫీ రోజుకు సగటున రెండు గంటలు కంటే తక్కువ నిద్రపోతుంది.

- ➤ ఎక్కడ చూసినా ఫోన్‌లో మాట్లాడేవాళ్లే కనిపిస్తారని విసుక్కుంటాం కాని నిజానికి ప్రపంచ జనాభాలో యాభై శాతం మంది ఫోన్‌ను ముట్టుకోలేదట.
- ➤ వెయ్యి డాలర్లను 'లార్జ్'గా వ్యవహరిస్తారు అమెరికన్లు. ఉదాహరణకు... 50వేలు అనడానికి 'ఫిఫ్టీ లార్జ్' అంటారు.

➤ ఒక మనిషి తన జీవిత కాలంలో నడిచే సగటు దూరం ప్రపంచ విస్తీర్ణానికి రెట్టింపు వుంటుంది.



- ➤ ఆరోగ్యవంతుడైన వ్యక్తి పదిసెకండ్లలో ఒక లీటర్ గాలిని లోపలికి పీల్చుకుని వదిలేస్తాడు.

➤ కరెన్సీ అప్పటికీ ఇప్పటికీ పేపరుతోనే తయారవుతుంది. కాని మధ్యలో పేపరు కొరత వచ్చినప్పుడు అమెరికాలో కాటన్, లినెన్ వస్త్రాల మీద కూడా కరెన్సీ నోట్లను ముద్రించారు. ఇది జరిగింది 1932లో.




- ➤ సంప్రదాయానికి విలువ నిచ్చే యూదులు 'హిబ్రూ' భాష మాట్లాడరు. అది ప్రవక్తలు మాత్రమే మాట్లాడే భాష అని వారి నమ్మకం.
- ➤ గర్భంతో ఉన్న గోల్డ్ ఫిష్‌ను ట్విట్ అంటారు.



➤ మూడు మైళ్ల దూరంలో నీళ్లున్నా ఏనుగు పసిగట్టేస్తుంది.

# 12-12-12 న విశాఖలో ఐక్య క్రిస్మస్

**రండి! మనమందరము 'కలిసి' దేవుని ఆరాధించుదము.**

## విశాఖ క్రైస్తవులకో విజ్ఞాపన!

**CMJAC (Christian Minority Joint Active Committe)** తరపున విశాఖలో 12-12-12 తేదీన 'ఐక్య క్రిస్మస్' వేడుకను ఘనంగా చేయ సంకల్పించాము. ఈ వేడుకను మీరందరూ బలపర్చాలని ఆశిస్తున్నాము. ప్రతి వారు పాల్గొనాలని కోరుతున్నాం. ఇందు డినామినేషన్ల భేదంలేదు. అందరూ ఏక త్రాటిపై రావాలన్నదే సియంజెఏసి ఆకాంక్ష. గతంలో సియంజెఏసి తరపున 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని నిర్వర్తించాము. దాన్నేంతగానో బలపరచారు, పాల్గొన్నారు. ఆ విధంగానే డిసెంబరు (12-12-12)న జరిగే 'ఐక్య క్రిస్మస్' వేడుకలలోనూ మీరంతా పాలివారవాలని, కార్యక్రమం దిగ్విజయమైయేట్లు మీ మీ ప్రార్ధనా సహకారాలను అందించాలని ప్రేమతో కోరుతున్నాము. - సియంజెఏసి

**Bro.M.Anil Paul** (President)
S/o Bishop Dr.M.A.Paul

**Bro.P.Sunil Kumar** (Treasurer)
S/o.Rev. Dr.P.Yesupadam

**Bro.M.Sudhir Kumar** (Secreatary)
S/o.Mr & Mrs.Sarojini Devadas

**రెవ. జోసఫ్ ప్రకాశ్ గారికి కృతజ్ఞతలు!**

రెవ. జోసఫ్ ప్రకాశ్ గారు 12-12-12 న ఓ కార్యక్రమాన్ని చేయనున్నారని తెలిసింది. అయితే సియంజెఏసి అడిగిన వెంటనే ఆ తేదీని ప్రేమతో మాకోసం కేటాయించినందుకు ఆయనకు సియంజెఏసి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

# సత్యమేంటో తెలిపేందుకు వెరవం!

**❑ అజ్ఞానులను చూచి 'క్రైస్తవనాడు' వెరువదు ❑ దైవజ్ఞానులను, లోకజ్ఞానులను గౌరవిస్తుంది ❑ అనవసరంగా ఎవరిపై నింద వేయదు.. నేరం మోపదు. ❑ దేవుని గూర్చి 'సత్యమే' చెబుతుంది. లోకాన్ని గూర్చి 'నిజమే' చెబుతుందన్న పాఠకుల నమ్మకాన్ని ఎన్నడూ పోగొట్టుకోదు.**

దేవుని వాక్యమే సత్యము అన్న బైబిలే నీ (దేవుని) వాక్య సారాంశమే సత్యము అన్నది. వాక్యపు విశ్లేషణ చేసేందుకు లోకజ్ఞానమే చాలదు. దైవాత్మ తోడుండాలి. అనుభవజ్ఞానము కలిగుండాలి. అందుకు తగ్గ జీవితమూ ఉండాలి. లేకుంటే ఆ వాక్యము విన్న వారిలో ఫలించదు. చెట్టు తానో పేరున మనచే పిలవబడుచూ అందుకు తగ్గ ఫలాలనిస్తుంది. అందు విత్తనాలెన్నో ఉండి అవీ అందుకు సంబంధించిన చెట్లుగా పెరిగి పెద్దవై అదేరీతిన ఫలిస్తాయి. లోకంలో ఓ చెట్టే అలా ఉంటే పరలోకవారసులమని చెప్పుకొనే మనమెలా ఉండాలి? ఆలోచించాలి! అందువల్ల మనం వాక్యసారాంశాన్ని బ్రతుకున చూపగలిగితే మనచే చెప్పబడిన ప్రతి దైవవాక్య వివరణా ఫలిస్తుంది. అనేకులను మారుస్తుంది. మరనేకులను ఆలోచింపజేస్తుంది. దేవుడు మన నుంచి కోరేదదే సుమా!

'క్రైస్తవనాడు' సత్యమేంటో తెలిపేందుకు వెరవదు. అంతకుముందు పెద్ద పెద్ద బోధకులని పిలవబడేవారు చెప్పింది అసత్యమని ఎరిగితే ఖండించుటకు వెనుదీయదు. సత్యమేంటో పాఠకులకు నిర్ద్వందంగా తెలుపుతుంది. అందు తన మన తేడాలుండవు. అసత్యముతో పబ్బంగడుపుతు లోకాన్ని సంపాదించుకొంటున్న వారిని తన రచనలతో నిలబెట్టి ప్రశ్నిస్తుంది. సరిచేసుకోమని చెబుతుంది. అందుక్కారణం.... దేవుని వాక్యము అసత్యముగా ప్రజలకు చేరితే, అది నమ్మిన అనేకులు నరకానికి చేరుతారన్న బైబిలు సారాంశమే మాచే అలా చేయిస్తుంది. సరిచేసుకొనుటే క్రైస్తవలక్షణం. అలా సరిచేసుకున్న వారెందరోగలరు. వారిని బట్టి దేవునికి స్తోత్రములు చెబుతున్నాం. వారికీ అభినందనలు తెలుపుతున్నాం. అంతేగాని వారి పంచనజేరి నరలోకంలో అదీ ఇదీ సంపాదించేద్దామన్న లోకాశలు మాకులేవు. తద్వారా మా పబ్బం గడుపుకోవాలన్న 'దురాశ' అంతకంటే లేదు. మాకున్నదల్లా దేవుని సత్యమును ఉన్నదున్నట్లు వివరించుట. అంతకుముందే అందుకనుగుణంగా మా బ్రతుకులను క్రీస్తులో ఆ వాక్య ప్రకారం మలచుకొనుటకు ప్రయత్నించుట. అందుకు నిరంతర సహాయకులైన మన తండ్రియైన దేవుడు, ఆయన ప్రియకుమారుడు మన రక్షకుడైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం. మీ ప్రార్థనా సహకారాలను దానికి తోడై మమ్మల్ని బలపరుస్తున్నాయి. 'క్రైస్తవనాడు'కు తద్వారా మాకు, పాఠకులైన మీకు అట్టి ఆశీర్వాదాలు పొందుటకు కారణభూతుడు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. అందుకు 'దేవునికి స్తోత్రము'. *-ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు*

**విశ్వాసుల, సేవకుల సొమ్ములతో పబ్బంగడుపుకుంటున్న బైబిల్ కాలేజీలు!**

# డాక్టర్.. డాక్టర్.. డాక్టర్..

## దీనికి అంతేలేకుండా పోతోంది!

★ **'పరిపూర్ణుల' మధ్య జ్ఞానమును బోధించుచున్నాము.**

లోకజ్ఞానము పరిపూర్ణమా? కానప్పుడు బైబిలు ఎందుకు ఆ జ్ఞానాన్ని ఎరిగిన వారిని 'పరిపూర్ణులు' అంది?

**జ్ఞానం బోధిస్తున్నదెక్కడో మనలో ఎరిగిన వారెందరు?!**

❑ ఎరిగితే తమ పేరుకు ముందు 'డాక్టర్' అని చూపుకుంటారా, చెప్పుకుంటారా?

❑ దాన్నో గొప్పలా భావిస్తారా? దాన్ని బట్టి లోకాతిశయం కనబరుస్తారా?

❑ క్రైస్తవులవల్లే లోకంలో 'డాక్టర్లు' ఎక్కువకాలేదా? ❑ 'డాక్టరేట్' అన్నది కొనుక్కుంటే వచ్చేదిగా, అవిచ్చేవారనేకులకు ధనం సంపాదించే సాధనంగా మారుట కడుశోచనీయం కాదా?

❑ యేసుక్రీస్తు చేసినట్లు ఈ లోకాన సేవ జరిగించుటకు అవి అవసరమా? ❑ మరెందుకు మనలో అనేకులకు ఈ అతిశయాలు, ఆడంబరాలు. ❑ లోకంలో 'డాక్టరేట్'కున్న పరువును మంటగలుపుటలో క్రైస్తవులుండుట కడుశోచనీయం కాదా? అలాంటి వారసులు క్రైస్తవులేనా?

❑ లోకాన ఓ యూనివర్సిటీ ద్వారా లోకజ్ఞానానికి సంబంధించి 'ఓ అంశం'పై డాక్టరేట్ పొందాలంటే ఎంత కష్టతరవో 'పనికిమాలిన డాక్టరేట్లు' కొనుక్కుంటున్న, క్రైస్తవులన్పించుకొంటున్న వారికి తెలుసా?

❑ క్రైస్తవులన్పించుకొంటున్న వారు పొందే 'డాక్టరేట్ల'కు విలువుందా లోకంలో?

తదితర సంచలనాత్మక ప్రశ్నలపై బ్రదర్ వైకెయార్ విశ్లేషనాత్మక రచనకై ఆయత్తపడండి. బైబిలును బట్టి ఇచ్చే వివరణ దేవుని ఎరుగుతున్న ప్రతీ వారికీ ఆశ్చర్యానందాలను కలిగిస్తుందన్నది మా భరోసా! పనికి మాలినబైబిలం కాలేజీలు, యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీలయందు అతిశయపడుట కడుశోచనీయం. వాటికై వెంపర్లాడుట, తద్వారా అవినడిపేవారు లోకాన ధనవంతులుగా చలామణి అవుతున్నరన్నది ఎరగాలి. (మిగతా తదుపరి పేపర్లలో....)

## 'క్రైస్తవనాడు' ప్రత్యేక సంచికపై ప్రశంసలు

### అందు మచ్చుకుకొన్ని... వెల్లువెత్తిన పాఠకుల అభిమానం

- దాచుకోదగినది - బైబిల్ టీచర్లు
- మా శుభాకాంక్షలు తెలిపే అపురూప అవకాశాన్ని జారవిడుచుకున్నారు. **-కాపర్లు, మిషనరీలు, విశ్వాసులు.**
- సంచలనాత్మక రచనలు 'క్రైస్తవనాడు'కే చెల్లు.
- కుటుంబం యావత్తూ 'క్రైస్తవనాడు' ఘనపరిచర్యతో మమేకమగుట అనేకులకు అనుసరణీయం.
- రాతలెట్టివో మా జీవితాలు అట్టివే అని 'క్రీస్తులో' ఘనంగా ప్రకటించుకున్న ఎడిటర్ గల తొలి క్రైస్తవ పేపరు 'క్రైస్తవనాడు'. ఇలా చెప్పుకోవాలంటే వ్యక్తిగత కుటుంబ సాక్ష్యం కలిగుండాలి. ముఖ్యంగా క్రీస్తును కలిగుండాలి.
- దేవుని వాక్య మర్మగర్భ విషయాలను 'క్రైస్తవనాడు' ఆలవోకగా వివరిస్తుంది. వాక్య వివరణ నూటికి నూరు శాతం సత్యము. విమర్శలు నూటికి నూరు శాతం నిజం.
- 'క్రైస్తవనాడు' ఇచ్చే వాక్య వివరణను గతారేండ్ల నుంచి ఇప్పటి వరకూ ఎవరూ ఖండించకుండుటే అందుకు ప్రత్యక్ష సాక్ష్యం.
- విమర్శలు అదేమాదిరి. విమర్శించబడిన వారు వాక్య ప్రకారం మారాల్సిందే. వాక్యం మారదంటుంది 'క్రైస్తవనాడు'.
- క్రీస్తుల్లో ఎవరి జీవితమైనా 'టాన్స్‌పరెంట్‌గా' ఉండాలి లోపాయికారితనాలకు క్రీస్తుల్లో తావే లేదంటుంది 'క్రైస్తవనాడు'.

క్రైస్తవుల నాడిని తెలుసుకొని వారికి దేవుని వాక్యములోని విషయాలను సూటిగా చెప్పే 'క్రైస్తవనాడు' పేపరు 7వ, సంవత్సరాన ప్రవేశించిన శుభసందర్భాన మా హృదయపూర్వక శుభాకాంక్షలు.



**వై. బాబురావు, కృపావతి దంపతులు**
ఎయిర్‌పోర్టు బాప్టిస్ట్ చర్చి, కంచరపాలెం, విశాఖపట్నం.

**అపో. రంజిత్ ఓఫీర్ ఈ మధ్యకాలంలో చేసిన చాలెంజ్‌లు ఏంటి?**

- హైందవులను ముస్లింలను ప్రశ్నించిన విధానాలేంటి? తదితర విషయాలు 'క్రైస్తవనాడు' పాఠకులకు ప్రత్యేకం.

రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లు మిస్సవకండి.



# నెహెమ్యా నిర్మాణాలకు చారిత్రక రుజువు లభ్యం



**డా.జి.ప్రకాశ్ బాబు**
**చరిత్ర మరియు పురావస్తు శాఖ,**
**ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.**

నెహెమ్యా క్రీ.పూ. 455లో యెరుషలేము నగరం చుట్టూ నిర్మించిన ప్రాకార ద్వారాల (గుమ్మములు)కు సంబంధించిన ఆనవాళ్ళను ఇటీవల పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. దీనితో బైబిల్ మరోమారు తన చారిత్రాత్మకతను రుజువు చేసుకొంది. ఇశ్రాయేల్‌లోని టెల్ అవివ్ నగరానికి సమీపములో ఉన్న బార్ ఇలాన్ విశ్వవిద్యాలయంలో జరిగిన పురాతత్వ శాస్త్రవేత్తల సదస్సులో డాక్టర్ ఈలత్ మజర్ అనే శాస్త్రవేత్త తాను నెహెమ్యా ప్రాకార నిర్మాణ ఆనవాళ్ళను కనుగొన్నట్లు ప్రకటించారు. 2 సం॥ల క్రితమే ఆమె దావీదు రాజు రాజప్రాసాదంలోని ఒక భాగాన్ని కనుగొన్నారు. ఈ ప్రాసాదానికి సంబంధించిన రెండవ దశ తవ్వకాలు ప్రారంభమయ్యాయి. ఈ తవ్వకాలలో రాజప్రాసాద నిర్మాణాలకు తూర్పు పక్కన ఐదు మీటర్ల వెడల్పు ఉన్న గొడ బయల్పడింది. ఈ గోడ ప్రక్కనే ఒక గోపురం కూడా బయలుపడింది. దీనిని క్రీ.పూ. 142-37 సం॥ల మధ్య హాస్మోనియన్ వంశరాజులు నిర్మించినట్లు పురాతత్వ శాస్త్రవేత్తలు ఇప్పటివరకు భావిస్తున్నారు. లోతైన వాలుపై నిర్మించిన ఈ గోపురంలోని ఒక భాగం ధ్వంసం కావడం ప్రారంభమయింది. దీనికి రిపేర్లు చేయడానికి మరింత లోతు త్రవ్వడం ప్రారంభించారు. అలా ఆరు వారాలు త్రవ్వకాలు జరిగిన తరువాత గోపురం క్రింది పెద్ద కుక్కల ఎముకలు బయటపడ్డాయి. వాటికి క్రింది పర్షియా రాజుల (క్రీ.పూ.5,6 శతాబ్దాల) కాలం నాటి పెద్ద మట్టికుండల సమూహం బయల్పడింది. ఈ మట్టి పాత్రలు కట్టడపు కాలాన్ని సరిగ్గా వివరిస్తున్నాయని మజర్ తెలిపారు. అందువల్ల ఈ కట్టడం పురాతత్వ శాస్త్రవేత్తలు భావిస్తున్న కాలానికి మూడు నుండి నాలుగు శతాబ్దాలకు పూర్వమే నిర్మించారని రుజువౌతుందని ఆమె పేర్కొన్నారు. అనగా క్రీ.పూ. 5,6 శతాబ్దాలలోనే దీనిని నిర్మించారని చెప్పవచ్చు. యెరుషలేము చుట్టూ నెహెమ్యా ప్రాకారం నిర్మించినట్లు బైబిల్ చెబుతుంది. నెహెమ్యా చారిత్రక కాలం, బయల్పడిన మట్టిపాత్రల చారిత్రక కాలం ఒకటేనని మజర్ చెబుతున్నారు. పారశిక రాజు అర్తహషస్త ప్రాచీన పర్షియా సామ్రాజ్యాన్ని క్రీ.పూ. 465 - 424 వరకు పరిపాలించారు. ఆయన వద్ద హకాల్యా కుమారుడైన నెహెమ్యా కోటలో ఉండగా హనానీయ, యూదులలో కొందరు వచ్చి, 'యెరుషలేము యొక్క ప్రాకారము పడద్రోయబడినది; దాని గుమ్మములను అగ్నిచేత కాల్చబడినవని' (నెహెమ్యా 1:3) నెహెమ్యాతో ఇది జరిగిన కొన్ని రోజుల తరువాత 20వ సం॥ నీసాను మాసంలో నెహెమ్యా రాజుకు ద్రాక్షరసం ఇస్తూ రాజుతో 'నీ సముఖమందు నేను దయపొందిన యెడల, నా పితరుల సమాధులుండు పట్టణమును తిరిగి కట్టునట్లుగా నన్ను యూదా దేశమునకు పంపుడని వేడుకొనుచున్నానని (నెహెమ్యా 2:5) మనవి చేయగా రాజు అందుకు అంగీకరించారు. ఆ తరువాత 'పట్టణ ప్రాకారమునకు, మందిరముతో సంబంధించిన కోట గుమ్మములకును, నేను ప్రవేశింపబోవు ఇంటికిని, దూలములు మ్రానులు ఇచ్చునట్లుగా రాజుగారి అడవులను కాయు ఆసాపునకు ఒక తాకీదును ఇయ్యుడ'ని నెహెమ్యా రాజును అడుగగా అందుకు ఆయన అంగీకరించి, నెహెమ్యాకు తోడుగా సేనాధిపతులను, గుర్రపు రౌతులను పంపారు. రాజు అనుమతితో నెహెమ్యా యెరుషలేము ప్రాకారమును, కూల్చివేయబడిన మందిర గుమ్మములను 52 రోజులలో పునర్నిర్మించారు. ఎవరెవరు ఏ నిర్మాణ పనులకు సహాయపడ్డారో నెహెమ్యా 3వ అధ్యాయంలో వివరించారు. పట్టణం చుట్టూ ప్రాకారంతో పాటు మందిరంలోని 10 ద్వారాలను, గోపురాలను యంత్రాలనేవి లేని ఆ కాలంలో కేవలం మనుష్యులతో ఇంత తక్కువ కాలంలో నిర్మించడం ఇప్పటికీ ఆశ్చర్యం కలిగించే విషయం. నెహెమ్యా 3:15లో పేర్కొన్న ధారయొక్క గుమ్మమును నేడు స్ప్రింగ్ గేట్‌గా పేర్కొంటున్నారు. అదే విధంగా సిలోయము మడుగును కింగ్స్ గార్డెన్ అంటున్నారు. కాని వాటికి ఎటువంటి చారిత్రక ఆధారాలు లభ్యం కాలేదు. ప్రస్తుతం బయల్పడిన మట్టి పాత్రలు వాస్తవాలను వెల్లడించవచ్చు. నెహెమ్యా చేపట్టిన నిర్మాణ పనుటకు అనేక ఆటంకాలు ఎదురయ్యాయి. అమ్మోనీయుడైన టోబీయా 'వారు కట్టినదానిపైకి ఒక నక్క యెగిరినట్టయిన వారి రాతిగోడ పడిపోవునని ఎగతాళి చేశాడు. సన్బల్లటును, టోబీయాయయును, అరబీయులును, అమ్మోనీయులును, అష్డోదీయులును, యెరుషలేము యొక్క గోడలు కట్టబడెననియు వినినప్పుడు మిగుల కోపపడి యెరుషలేము మీదకి యుద్దమునకు వచ్చి, పని ఆటంకపరచవలెనని వారందరు కట్టుకట్టి (నెహెమ్యా4:7-9) కలతపరచాలని ప్రయత్నించారు. వారి యోచన తెలిపిన గోడ కట్టువారును, బరువులు మోయువారును, బరువులు ఎత్తువారును, ఒక్కొక్కరు ఒక చేతితో పనిచేసి, ఒకచేతితో ఆయుధము పట్టుకొని యుండిరి!'(నెహెమ్యా 4:7).

నెహెమ్యా 'యూదా దేశములో వారికి అధికారిగా నిర్ణయింపబడిన కాలము మొదలనుకొని, అనగా అర్తహషస్త రాజు ఏలుబడియందు 20వ సం॥ మొదలుకొని 32వసం॥ వరకు 12 సంవత్సరములు అధికారికి రావలసిన సొమ్మును తీసుకోలేదు. దానినంతటిని పనివారికే వెచ్చించారు. రాజు తనకు కేటాయించిన ఆహారాన్ని కూడా పనివారికే వెచ్చించి వారితో కలసి పంచుకునేవారు.

**నెహెమ్యా చరిత్ర** : రాజు అయిన అర్తహశస్తకు గిన్నె అందించువానిగా నెహెమ్యా అత్యంత బాధ్యతాయుతమైన హోదాలో ఉండేవారు. రాజుకు అందించే ద్రాక్షరసమును ముందుగా రుచి చూసి, అందులో ఎటువంటి విషపదార్థం లేదని నెహెమ్యా చెప్పిన తరువాతే రాజు దానిని సేవించేవారు. రాజుకు నెహెమ్యా అత్యంత విశ్వాసపాత్రుడే కాకుండా, సలహాదారుడని కూడా చరిత్ర చెబుతోంది. నెహెమ్యా క్రీ.పూ. 444నుండి 432 వరకు 12 సంవత్సరాలపాటు యెరుషలేము పాలకునిగా ధైర్య సాహసాలను, దాసుల పట్ల ప్రేమను, ఔదార్యాన్ని, దైవత్వాన్ని, నిస్వార్థాన్ని ప్రదర్శించారు. తన ప్రజలకు సహాయపడేందుకు విలాస జీవితంతో పాటు రాజు తనకు చెల్లించే సొమ్మును కూడా తీసుకోలేదు.

**నెహెమ్యా కాలం** : ఎజ్రా, నెహెమ్యాల ఇద్దరిది ఒకే చారిత్రక నేపథ్యం. నెహెమ్యా గ్రంథం పర్షియా రాజైన మొదటి అహరషస్త రాజు పాలనాకాలానికి క్రీ.పూ.(464-423) సరిగ్గా సరిపోతుంది. ఎస్తేరు అహరషస్తకు పెంపుడు తల్లి అయినందున నెహెమ్యాను రాజుకు గిన్నె అందించువానివంటి అత్యంత కీలకహోదాలో నియమించేందుకు ఆమె తోడ్పడి ఉండవచ్చు. నెహెమ్యా 12సం॥ల పాటు యెరుషలేములో ఉన్న తరువాత తిరిగి పర్షియాకు వెళ్ళారు. మరలా కొన్ని రోజుల తరువాత (బహుశా క్రీ.పూ.425లో) యెరుషలేము వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. అయితే రెండవసారి యెరుషలేము తిరిగివచ్చిన తరువాత సంఘటనలకు ఆధారాలు లభ్యం కావడం లేదు. ప్రస్తుతం కనుగొన్న ఆధారాలు నెహెమ్యా చారిత్రక ఆధారాలను మరింత ధృడపరుస్తాయనడంలో సందేహం లేదు.

# బోధను తెలుగులో అనువదించేవారు... కనబడరేం?

టివి ప్రసారాల్లో బోధించేవారే కన్పడుతు, దాన్ని అందరికీ అర్థమయ్యేందుకు వాడుకొనే తర్జుమాదారులను మాత్రమే కన్పడకుండా మరుగుచేస్తున్నారు. ఇది కడుశోచనీయమైన సంగతని విశ్వాసులంటున్నారు. అలా కన్పడక మధనపడే తర్జుమాదారుల్లో పేరెన్నికగన్నవారూ ఉన్నారు. కొందరు బోధకులు తామే కన్పడే విధంగా తాము ప్రసారం చేసేవాటిల్లో ఉండేట్లు జాగ్రత్త తీసుకొనుట చూస్తూంటే వారి స్వార్థబుద్ధిపై జగుప్స కలుగుతుందంటున్నారు. ఇది చాలా దయనీయమైన సంగతంటున్నారు. తర్జుమాదారులే లేకుంటే వీరి బోధ ఎవరికీ అర్థంకాదనే కదా వారిని ప్రక్కనే ఉంచుకుంటున్నారు. వారిమాటలను విన్పిస్తున్నారు. మరి వారిని మాత్రం చూపక ప్రక్కనే ఉంచుకుంటున్నారు. అలాంటి ఎపిసోడ్స్ టివీల్లో చూస్తున్నప్పుడు బోధకులు కన్పడుతూ, తర్జుమాదారులు కన్పడక, వారి మాటలు మాత్రం ప్రక్కనుంచి వచ్చుట చూస్తుంటే అదో డబ్బింగ్ సినిమాలా ఉన్నట్లుందని భావన కలుగుతోందంటున్నారు. బోధకుల మొఖాలు మాత్రమే అందరికి తెలియాలి. తర్జుమాదారుల ముఖపరిచయం విశ్వాసుకులకుండకూడదన్న స్వార్థమే వారిచే ఆ పనిచేయించుట ఆయా బోధకుల ధౌర్భాగ్యపు ఆలోచనకు పరాకాష్టని విశ్వాసులంటున్నారు. ఇది అట్టివారికి చేరేదెన్నడో? దాని అంతమెప్పుడో? అంటూ అది వెంటనే జరగాలన్నదే తమ ప్రార్థనంటున్నారు. తర్జుమాదారుల అభిప్రాయమూ ఇలానే ఉందని వినికిడి. జరిగేదేంటో వేచిచూడాల్సిందే!

## బ్రదర్ అనీల్‌కుమార్ రాకున్నా.. లేకున్నా

# క్రైస్తవులను కదిలించిన యూత్ రిట్రీట్!




**కాకినాడ, అక్టోబర్ 2 :** కాకినాడలో 'గాంధీజయంతి'నాడు రెవ. మూర్తిరాజు ఆధ్వర్యంలో 'యూత్ రిట్రీట్' జరిగింది. బ్రదర్ అనీల్‌కుమార్ వస్తారని గతనెల నుంచి ప్రచారం జరిగింది. ఆయన రాలేదు. సినిమా నటుడు రాజా సాక్ష్యం చెప్పారు. కాస్త వాక్యమూ చెప్పారు. స్థానికంగా ఉన్న క్రైస్తవేతరనాయకులు, క్రైస్తవనాయకులు పాల్గొన్నారు. హైద్రాబాద్ నుంచి 'రక్షణ' టివి అధినేత బ్రదర్ జక్కుల బెన్‌హర్ వేదికనలంకరించిన వారిలో ఉన్నారు. బ్రదర్ జక్కుల బెన్‌హర్ ఈ కార్యక్రమానికి అందించిన తోడ్పాటును బట్టి నిర్వాహకులైన రెవ. మూర్తిరాజు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమాన్ని మెచ్చుకున్నారు. రెవ. మూర్తిరాజు అడిగినదానికి స్పందిస్తూ... క్రైస్తవులకు శ్మశానానికి కావాల్సిన స్థల ఏర్పాటుకై తనవంతు కృషిచేసి ఇప్పిస్తానన్నారు. సాక్ష్యంతో బాటు వాక్యం చెప్పిన సినీనటుడు రాజా మాత్రం బైబిలు తేకుండానే బోధించారు. దేవుని వాక్యమెంత గొప్పదో చెప్పేందుకు బైబిలు ఎత్తిపట్టుకుని చూపాలని ప్రయత్నించారు. బైబిలు తేలేదు కాబట్టి ప్రక్కనే ఉన్న బ్రదర్ జక్కుల బెన్‌హర్ బైబిలును అడిగిపుచ్చుకున్నారు. ఇది చూచే వారిలో అనేకులను విస్మయపరచింది. సినిమా షూటింగ్‌కు వెళ్లినట్లు ఇక్కడకు వచ్చిన రాజాను గురించిన చర్చలు బాగానే జరిగాయక్కడ. షూటింగ్‌లోకి వెళ్లిన తర్వాత అన్ని అందించినట్లు ఇక్కడ అతిముఖ్యమైన బైబిలు అందించాల్సిరావడం శోచనీయమనుకున్నారు. ఆయన ఇకపైనైనా సాక్ష్యానికో, బోధకో వెళ్లేటప్పుడు బైబిలు పట్టుకెళ్లుట మంచిదంటున్నారు.

కార్యక్రమాల్లో దైవ వాక్యాన్ని అందించుటకు చూపే ఆసక్తి కంటే బైబిలు ఎల్లప్పుడు మనతో ఉండుట శ్రేష్టమన్నదే అనేకుల అభిప్రాయము. ఈ విషయాన్ని గూరించి సినీ'నటుడు' రాజా ఆలోచించాలి.. తగువిధంగా స్పందించాలి. ఆ స్పందన రాబోవు రోజుల్లో కన్పరచాలి. అందుకోసం మేమాయన గురించి ప్రార్థిస్తామనీ వారనుకున్నారు. రాబోయే దినాల్లో ఏం జరగనుందో చూడాల్సిందే.

## వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్న

# భీమిలీ ఆంధ్రాబాప్టిస్ట్ చర్చ్



**భీమిలి, సెప్టెంబర్ 18 :** 137 ఏళ్ల చరిత్రగల భీమిలి 'ఆంధ్రాబాప్టిస్ట్ చర్చి' వివరాలు గత 'క్రైస్తవనాడు' ద్వారా పాఠకులకు పరిచయమే. సెప్టెంబర్ 14,15,16 తేదీల్లో వార్షికోత్సవ వేడుకలు జరిపారు. సంఘపెద్దలు,విశ్వాసులు సంఘ స్థాపన నుంచి నేటి వరకు జరిగిన ఎన్నో సంఘటనలు వారు గుర్తుకుతెచ్చుకున్నారు. ఆహూతులకు తెలిపారు. శతాబ్దాల చరిత్రగల సంఘ నిర్మాణాలు రాష్ట్రంలో బహుకరించే ఉన్నాయి. అందు భీమిలి సంఘమూ ఉండుట విశ్వాసులకో గర్వకారణమని స్థానికులు, ఆహూతులు అభిప్రాయపడ్డారు. సంఘపెద్దలు పి. సుందర్ సింగ్, శ్రీమతి హెచ్. సరోజిని, వై. నతానియేలు, ఎస్. కేశవరావు, ఆర్. యెలూజై, టి. దేవరాజు, ఎస్. రవికుమార్ తదితరులు తమవంతు కృషిచేసారు. కార్యక్రమాల్ని దిగ్విజయంగా నడిపారు. విశ్వాసులెంతో



సంతోషాన్ని కనబర్చారు. ఈ సారి సంఘమింతలా కార్యక్రమాలను దిగ్విజయం చేసిందంటే అందుక్కారణం సంఘ ప్రెసిడెంట్ ప్రముఖ అడ్వకేట్ అయిన పి. సుందర్ సింగ్ కృషే కారణమన్న వ్యాఖ్యలు నాడు ఆ ప్రాంతాన విన్పించాయి. రాబోవు రోజుల్లో సంఘం తరపున మరిన్ని బలమైన కార్యక్రమాలు ఆ ప్రాంతమంతా చేయాలన్న ప్రణాళికలు ఆ సంఘస్తులు కలిగున్నారని తెలుస్తోంది. రాబోవు రోజులే వాటిని తెలియజేస్తాయి వేచిచూడండన్న ధీమాను వారు కన్పరుచుట ఎంతైనా అభినందించదగినదేనని ఆ ప్రాంతీయులు చెప్పుకున్నారు.

# 'షష్ఠిపూర్తి' క్రైస్తవులు జరుపుకోవచ్చా?

❑ జరుపుకుంటున్న వారిని క్రైస్తవులనొచ్చా? ❑ అట్టివారు క్రైస్తవులకు నేర్పేదేంటి?

❑ లోకం వెంబడి'పోయే' వారు క్రైస్తవులెట్లగుదురు?

లోకాన జరుగుతున్న కొన్ని పరిణామాల వల్ల ఇత్యాది ప్రశ్నలెన్నో క్రైస్తవుల్లో అనేక చర్చలకు దారితీస్తున్నాయి. వాటన్నిటికి జవాబు బైబిలును బట్టి ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా మమ్మల్నెందరో కోరారు. వారి కోరిక తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో తీరబోతోంది. రాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లు మిస్సవకండి... చందాదారులై ప్రోత్సహించండి. - బ్రదర్ వైకెయార్.

# ఇప్పుడాయన లేకున్నా..!




**సీనియర్ పాస్టర్ బి.జె.వి. ప్రసాద్**
**(1944-2009)**

క్రైస్ట్ సాల్వేషన్ చర్చి (అడ్డురోడ్డు, విశాఖజిల్లా) వ్యవస్థాపకులు, సీనియర్ పాస్టర్ మరియు దివంగత క్రైస్తవనాయకులు బి.జె.వి. ప్రసాద్, నిద్రించి మూడేండ్లు గడిచాయంటే వారి యొద్ద తర్ఫీదు పొందిన కాపర్లు, వారు నడిపించిన విశ్వాసులే నమ్మలేకున్నారు. ఆయన ఇప్పటికీ మా కళ్లకు కన్నడుతున్నట్లే ఉంటారన్న భావనను కలిగున్నారు సంఘస్తులు ఆయన తర్వాత... సేవ ఎలా ఉండబోతుందో ఎలా ఉంటుందోనన్న మీమాంశ ఆ ప్రాంతీయుల్లో ఉండేది. దాన్ని వారి కుమారుడు డా.బి.డి కిరణ్‌కుమార్ తన వారసత్వ సేవతో తీర్చారు. అందన్నీ కలుపుకువెళ్లుటలో వెనుదీయటం లేదంటున్నారు. సేవ విషయంలో డా.బి.డి కిరణ్ కుమార్ తండ్రికి ఏమాత్రం తగ్గక 'తండ్రికి తగ్గ' తనయుడని చెప్పుకుంటున్నారు. సీనియర్ పాస్టర్ బిజెవి ప్రసాద్ స్థాపించిన సేవా పరిచర్యలు వారి కుమారుడైన డా. బి.డి. కిరణ్‌కుమార్ మున్ముందుకు తీసుకెళ్తుండగా మేమంతా సహకారులంగా ఉంటామన్నది 'క్రైస్ట్ సాల్వేషన్ చర్చి' సభ్యుల భరోసా. రాబోవు రోజుల్లో సేవ ఎలా జరగనుందో వేచి చూడాల్సిందే! వారు చేస్తున్న సేవా పరిచర్యల తోబాటు మూడవ జ్ఞాపకార్థ కూటమి విశేషాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. - ఎడిటర్



శ్రీమతి అమ్మాజీ ప్రసాద్




డా.బి. డేవిడ్ కిరణ్‌కుమార్ ఫ్యామిలీ



డా.బి.డేవిడ్ కిరణ్ అక్టోబర్ 17న తన తండ్రి జ్ఞాపకార్థకూడికలో నా తండ్రిని నేను మరిచిందెప్పుడు? అన్నారు. అందువల్ల దీన్ని జ్ఞాపకార్థ కూడిక అనలేనన్నారు. ఓ రకంగా ఇది అందర్నీ బలపర్చే కూడికగానే భావించాలన్నారు. కాపర్లు, విశ్వాసుల ప్రేమాభినామాలను చూరగొన్న తన తండ్రి ఆయన వారసత్వంగా సేవాభారాన్ని తనకి అప్పగించారన్నారు. ఆ విధంగా ఆయన నాపై ఉంచిన బాధ్యత నన్నెంతో ప్రభావితున్ని చేస్తుందన్నారు. ప్రతి మనిషిలో మంచి చెడులున్నట్లే తన తండ్రిలోనూ ఉండొచ్చన్నారు. ప్రతివారూ ఓ వ్యక్తిలో ఉన్న మంచినే చూచుట, దాన్ని మరింత మందికి తెలుపుటే సేవాపరిచర్యలకు సహకరిస్తాయన్నది అక్కడ కూడినవారనేకుల మాట. దివంగత క్రైస్తవనాయకులు, సీనియర్ పాస్టర్ రెవ. బి.జె.వి. ప్రసాద్ మరియు వారి కుటుంబంతో మన ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు కున్న అనుబంధం పాఠకులకు తెల్సిందే! ఈ కూటమిలో ఎడిటర్‌కు, బి.జె.వి. ప్రసాద్ కుటుంబానికి మధ్య ఉన్న సంగతులను ఎడిటర్ తెలిపారు. తాను బ్రతికున్నంతవరకూ ప్రతియేటా జరిగే కూటమికి హాజరైయ్యేందుకు ప్రాముఖ్యతనిస్తానన్నారు. కూడివచ్చిన అనేకులు రెవ. బి.జె.వి. ప్రసాద్, మరియు కుటుంబీకులతో తమకున్న అనుబంధ ఆత్మీయతలను గుర్తుచేసారు. ప్రసంగీకులుగా వచ్చిన బిషప్ ఎం. మోహనరావు వారి బంధువే. ఆయన తన వాక్యంలో అందర్నీ బలపర్చే విధంగా వాక్యాన్నందించారని కూడిన కాపర్లన్నారు. వారి శ్రీమతి స్వరాజ్యం తన స్వరంతో ఆహ్లాదకరంగా గీతాన్ని ఆలపించి బలపర్చారు. రెవ. ఎల్.ఎం.పి.యస్. కుమార్ కార్యక్రమాన్ని ఆద్యంతం ఓ క్రమంలో నడిపారు. తుదిపలుకుల్లో తన తండ్రి గురించి డా.బి.డి.కిరణ్‌కుమార్ చెబుతూ కన్నీళ్ల పర్యంతమయ్యారు. తన తండ్రి నిరంతర శ్రమ, తల్లి కన్నీళ్ల ప్రార్థనే మా బలమన్నారు. తన చెల్లెళ్లు, బావలు, ఇతరేతర బంధువులూ అందిస్తున్న సహకారాన్ని బట్టి వారందర్నీ గుర్తుచేసుకున్నారు. ఇక సంఘస్తుల గురించైతే చెప్పక్కర్లేదు. మాటలు చాలక... రాక రెండు చేతులూ జోడించి చేసిన నమస్కారం వారిని కదిలించి వేసిందని వారు తర్వాత చూపిన ప్రవర్తనే సాక్ష్యమిచ్చింది. భోజనాలు అయిన తర్వాత ఆయా సామాన్లు కడుగుటలో సంఘస్తులు చూపిన చొరవ తండ్రి తరం నుంచి వచ్చింది. అది కుమారుని తరంలోనూ కొనసాగుట ఎన్నదగినది. సంఘస్తులను అలా తీర్చి దిద్ది తన కుమారునికి అప్పగించి మరో లోకానికి వెళ్లిపోయిన సీనియర్ పాస్టర్ బి.జె.వి. ప్రసాద్ ధన్యులనే 'అడ్డురోడ్డు' ప్రాంతీయుల భావన. ఆయన కుమారులు డా. బి.డి. కిరణ్‌కుమార్ ఉన్నత విద్యనభ్యసించినా, తండ్రి అప్పగించిన సేవను బట్టి సంతోషించని క్షణం లేదని సాక్ష్య మిస్తుంటారు. అలాగే తన సేవకు మరో బలమైన పునాది తన భార్యే అంటారు ఆ ప్రాంతీయులు. ఆమె హైద్రాబాద్‌లో ఉన్నతోద్యోగి. అయినా సేవలో తన భర్తకు సహకరించు విధానం ఎన్నదగినది. ఆ సహకారమే లేకుంటే తానిక్కడ ఇలా సేవ జరిగించగలనా? అని డా. బి.డి. కిరణ్‌కుమార్ తన సన్నిహితులతో అంటుంటారు. అవును, అది ముమ్మాటికి నిజం అంటారు వారు. భార్యా ఇద్దరు బిడ్డలు దూరంగా ఉంటున్నా విశాఖ, హైద్రాబాద్ మధ్య నిరంతరం ప్రయాణంలో ఆ లోటు కనిపించనీయరు మా కిరణ్ అంటారు ఆ సన్నిహితులు. ఇది ఒకింత ఆశ్చర్యమే అని కూడా అంటారు. అలాంటి సేవకులకు మా కిరణ్ ఆదర్శమంటారు. రాబోవు రోజుల్లో డా. బి.డి. కిరణ్‌కుమార్ సేవను ఇంకెంత ముందుకు తీసుకెళ్లనున్నారో చూడాల్సిందే. ఆ ప్రాంతంలో ఫెలోషిప్ అధ్యక్షునిగా డా.బి.డి.కిరణ్ కుమార్ ఉండాలన్నది కాపర్ల కోరిక. దాన్ని అంగీకరించలేదు, సరికదా ఎన్నడూ అధ్యక్షునిగా ఉండనన్నారు. అయినా తన వంతు సహకారం అంతకు మించి అందిస్తానన్నారు. సేవాభారం కలిగిన వారికి ఇదెంతో దిశానిర్దేశం చూపుతోంది. కార్యక్రమం జరుగుతున్నంతసేపు డా. బి.డి. కిరణ్ కుమార్ తల్లి శ్రీమతి అమ్మాజీ ప్రసాద్ ఎంతో వేదనగా కన్పించారు. భర్త జ్ఞాపకాలు ఆనాడు మరింతగా ఆమెను నిలువనీయకున్నాయని ఆమె నెరిగినవారు చెప్పుకున్నారు. తన జీవితాంతం వరకు తన తండ్రి మరణ దినాన్ని జరుపుతానన్న డా. కిరణ్ మాట అందర్నీ ఆలోచింపజేసింది. అది జరగాలనే నాడు హాజరైన కాపర్లు ప్రార్థిస్తామన్నారు. అందుక్కారణం... సీనియర్ పాస్టర్ రెవ.బి.జె.వి. ప్రసాద్ తమకిచ్చిన తర్ఫీదేనన్నారు హాజరైన కాపర్లు.

**ఇది నా జీవితాంతం జరుగుతుంది!**
**- డా.బి. డేవిడ్ కిరణ్‌కుమార్**





# ఉత్తరాంధ్ర యూత్ రిట్రీట్





**విజయనగరం, సెప్టెంబర్ 19 :** స్థానిక నాయుడు ఫంక్షన్ హాల్‌లో 'కనెక్ట్ విత్ గాడ్' పేరున ఉత్తరాంధ్ర యూత్ రిట్రీట్ జరిగింది. ఈ కార్యక్రమంలో 'బైబిల్ క్విజ్' 'బైబిల్ రిఫరన్స్'లపై యూత్ కాంపిటేషన్స్ జరిగాయి. ఈ పోటీల్లో విజేతలకు 'బంగారు',సిల్వర్' కాయిన్లను మొదటి, ద్వితీయ బహుమతులుగా నిర్వాహకులైన స్థానిక 'సిమ్స్ ప్లాటినం చర్చి'వారు ముందుగానే ప్రకటించారు. హాజరు అనూహ్యంగా ఉంది. అందునా ఆరోజున హైందవ పండగాయె. శెలవు దినం కాబట్టి హాలు లోపలా, బయటా జనం నిండుగా కన్పించారు. రిజిస్ట్రేషన్ ఉన్నా స్పాట్‌లో జనమెక్కువైనా ఏర్పాట్లలో ఏలోటూ కన్పడకుండా చూచుటలో 'సిమ్స్ సంఘనాయకులు'కృతకృత్యులయ్యారు. సంఘమంతా వచ్చిన వారికి తగువిధంగా సదుపాయాలందించారు. ప్రసంగీకునిగా సిమ్స్ సంఘ కాపరి రెవ. జోసఫ్ ప్రకాశ్‌కు ఇదో మంచి అవకాశమనే సంఘస్తులు, ఇతరులు భావించారు. అంతమందికి వాక్యమందించి, ప్రభువులో బలపర్చే అవకాశం ఈ రోజుల్లో కష్టమైన సంగతే. అందునా ఉత్తరాంధ్ర జిల్లాల్లో మరీ కష్టం. సంఘ సెక్రటరీ డా. ఆర్. ఎస్. జాన్, వారి శ్రీమతి ఆశాజాన్, సంఘ పెద్దలు ఎం.ఎ.నాయుడు, చౌదరి, సంఘ అసిస్టెంట్ కాపర్లు డానియేలు, జయరాజ్‌లు కార్యక్రమాన్ని అధ్యంతం నడుపుటలో సహకరించారు. డా. ఆర్.ఎస్. జాన్ సరైన రోజున సరైన కార్యక్రమాన్ని ఏర్పరచి యువతను అటుఇటు పోకుండా కట్టడిచేసేట్లు కన్పించిందని కార్యక్రమాన్ని గురించి విశ్వాసులు భావించారు. కార్యక్రమాలు ఇంత ప్రణాళికగా ఆయా దినాల్లో ఆయా జిల్లాల్లో ఏర్పరిస్తే యువత దేవునిలో మరింత బలపడతారని చెబుతూ డా.జాన్ ఆలోచనా విధానాన్ని మెచ్చుకున్నారు.

విజేతలకు బంగారు, సిల్వర్ కాయిన్లను సంఘం ప్రకటిస్తే, సంఘ కాపరి తన బోధలో బంగారు, సిల్వర్ కాయిన్లు ప్రాముఖ్యంకాదు అనవసరమనట్లు చెప్పుటను చాలా మంది తప్పుబట్టారు. ఆయన తన బోధలో చెప్పిన వాక్యానికి ప్రాముఖ్యత నివ్వాలన్నది అంతగా ఎవ్వరికీ రుచించలేదు. వాక్యంలో అలగ్జాండర్‌కు యేసుక్రీస్తుకు వ్యత్యాసాలను చెబుతూ సాగదీస్తే వాక్యం ఎవరికి ఎక్కుతుందన్న విమర్శలూ ఆ ప్రాంతాన విన్పించుట కొసమెరుపు.

**CEA** (Christian Editor's Asociation) ఉందా? ఉంటే దాని అధ్యక్ష, కార్యవర్గమెవరు? వారిప్పుడూ ఉన్నారా? దానికసలు రిజిస్ట్రేషన్ ఉందా? ఇప్పటి వరకూ క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ చేసిన కార్యక్రమాలున్నాయా? ఆ పేరున ఎవరైనా దర్పం ఒలకబోస్తున్నారా? డబ్బు దండుకుంటున్నారా? మరిముఖ్యంగా 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై. కనకరాజు అందులో ఉన్నారా? ఇత్యాది విషయాలెన్నో మా దృష్టికొచ్చాయి. మన ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు లో లేరు.

మిగతా వాటి వివరాలు తదుపరి పేపర్లలో..

# ప్రవచన ప్రభువు రాకడ సభలు







**విశాఖ, సెప్టెంబర్ 16,17,18** : రెవ.డా.పి.జోషి యేసు అనుచరులు టి.వి. స్పీకర్, హైద్రాబాద్ మరియు పాస్టర్ పి.ఎ.స్వామి శ్రీకాకుళం ముఖ్యప్రసంగీకులుగా రాకడ సభలు జరిగాయి. స్థానిక పెంతెకోస్తు చర్చి వేదికగా హెబ్రోను హౌస్ ఆఫ్ వర్షిప్ వారు నిర్వహించిన సభలు ఉదయ సాయంత్రాల్లో విశ్వాసులను బలపరచాయి. రెవ.డా.పి.జోషి తన ప్రసంగాల్లో సేవకులకు సూచనలెన్నో చేసారు. తన అనుభవ సారాన్నంతా రంగరించి బోధించారన్న అభినందనలు పొందారు. ప్రకటన గ్రంథం గురించి చెప్పేటప్పుడు ఓ విషయంలో 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజును గుర్తుచేసుకున్నారు. ఆయనెంతో అనుభవశాలి యైనను తన్ను గుర్తుచేసు కున్నందుకు 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రెవ.పి.ఎ. స్వామి కూడా తన ప్రసంగాల్లో విశ్వాసులను, కాపర్లను హెచ్చరికా పూర్వక మాటలతో వాక్యాన్ని చెప్పారు. ఈ సభలు హెబ్రోను అధినేత లేటు రెవ.జార్జిరాజు సేవలను గుర్తుచేసుకొంటూ ఆ సంఘస్తులు జరిపారు. రెవ.జార్జిరాజు విశాఖ ప్రాంతీయులకు పెద్దగా ఉండేవారు. ఆయన విశాఖ నాయకులెందరికో బాప్తిస్మాలిచ్చిన వారు. అందు బిషప్ ఎం.ఎ.పాల్ కూడా ఒకరు. సభలకు సభలకు సహకారులుగా రెవ.జార్జిరాజు కుమార్తె మరియు అల్లుడు సుధాకర్‌ల కృషి ఎంతైనా ఉంది.

## నిశ్చితార్థాలు, పెళ్ళిళ్ళు, పుట్టిన రోజులు జరుపుకునేందుకు స్టార్ హోటళ్ళుతప్ప

# చర్చిలు/గార్డెన్‌లు/కమ్యూనిటీ హాళ్లు పనికిరావా?

చర్చిలు/గార్డెన్లు/కమ్యూనిటీ హాళ్లు ఇత్యాది వాటిలో సంఘారాధనలు జరుపుతూ వాటిలో కొచ్చేవారే 'ఆశీర్వాదాలు' పొందుతారని బోధించువారెందరో. మరి ఆ 'ఆశీర్వాదాలు' వారికి వద్దా? వారు తమకు సంబంధించిన పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు, పుట్టినరోజులు తదితర కార్యక్రమాలు వాటిలో ఎందుకు జరుపుకోవట్లేదు? అవి జరుపుకొనేందుకు 'స్టార్‌హోటళ్లు' వారు ఎంచుకొంటున్నారు. వాటికి స్టార్‌హోటళ్లు'తప్ప వారు బోధిస్తున్న స్థలాలు అందుకు పనికిరావన్నట్లే ఉంది వారి ప్రవర్తన చూస్తుంటేనని విశ్వాసులు మాట్లాడుకుంటున్నారు. బోధకులైన వారి ప్రవర్తనే అలా ఉంటూ... మమ్మల్ని మాత్రం ప్రార్థనాస్థలాల్లో అట్టి కార్యక్రమాలు జరపాలి, అలా జరిపితేనే 'ఆశీర్వాదం' అంటూ బోధించుట ఎంతవరకు న్యాయం? అని విశ్వాసులే అనేకచోట్ల ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్యే ఓ బోధకుడు అలా జరుపుకున్నారన్న దానిపై ఈ ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఘనమైనదని బైబిల్లో చెప్పబడిన 'వివాహం' బోధకులే చర్చిల్లో జరుపుకోక ఆడంబరత్వాన్ని కనబర్చుటకు, ఇతరుల్లో తామో గొప్పవారమన్నది నిరూపించేందుకెనా అలా స్టార్ హోటళ్లను ఎంచుకుంటున్నారు అనీ ప్రశ్నిస్తున్నారు. దీనికి అట్టివారేంచెబుతారో చూడాల్సిందే. వారెలాంటి మార్పు కనబరుస్తారోచూడాల్సిందే. దీనిపై 'క్రైస్తవనాడు'లో వివరణ ఇస్తే బాగుంటుందనీ చాలా మంది కోరుతున్నారు. విశ్వాసుల, సేవకుల్లో అనేకచోట్ల బైబిల్‌ను బట్టి జరుగుతున్న చర్చల్నే 'క్రైస్తవనాడు' వెలికితెస్తుందన్న నమ్మకాన్ని మేమెప్పుడూ కోల్పోము. అదే మాకు బలం. బోధకుల్లో మార్పు, అందుకు తగ్గ సాక్షిజీవితం విశ్వాసులందర్నీ బలపరుస్తుందనుటలో ఎట్టి సందేహం లేదు. తద్వారానే మరెందరో దేవుని దగ్గరకు వచ్చేందుకు అవకాశముంది.

# స్త్రీల కొరకు గొప్ప ఆజ్ఞాధికార సదస్సు

స్త్రీలారా యేసుకొరకు లేవండి. రండి ఆశీర్వదించబడండి

తేదీలు : 2012 అక్టోబర్ 22,23
(సోమ, మంగళ వారములు)

రిజిస్ట్రేషన్ - 09.00 నుండి
ఉదయ కార్యక్రమము - 10.00 నుండి 1.00 వరకు
భోజన విరామము - 1.00 నుండి 2.00 వరకు
మధ్యాహ్న కార్యక్రమము - 2.00 నుండి 4.00 వరకు

స్థలము : గుడ్ షెపర్డ్ లూథరన్ చర్చ్
శాంతినగర్, శ్రీహరిపురం, విశాఖపట్నం-11.



ప్రసంగీకులు :
శ్రీమతి బిందు విక్టర్ చౌదరి గారు
స్టార్ ఫిష్ అలైన్ మినిస్ట్రీస్, మధ్యప్రదేశ్

ప్రేమతో ఆహ్వానించువారు
స్నేహ మెమోరియల్ మినిస్ట్రీస్
సెల్ : 8121377995, 8008514970,
9441807814, 0891-2516091

అందరికీ ప్రేమ పూర్వక ఆహ్వానము

రిజిస్ట్రేషన్ : రూ. 20/- (టీ, స్నాక్స్ మరియు భోజనము కలదు)

పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.
కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి... మత్తయి 28:18:19


# ‘పరవస్తు’.... చెత్త రాతలు!



‘పరవస్తు’ రాసిన చెత్త రాతలు జుగుప్సాకరంగా క్రైస్తవలోకం తలదించుకొనే విధంగా ఆయన పుస్తకాల్లో సాగాయి. ఆయా రాతలు, వాటిని బట్టి బైబిలు వివరణ ‘క్రైస్తవనాడు’ తదుపరి పేపర్లలో ఇవ్వబోతోంది. ఆ రాతలెంత నిజం? ఇతగాడి బ్రతుకెంత యధార్థం అన్నది అందరూ ఎరగాలి. దైవోద్దేశాలేంటి? వాటిని ఈయన, ఈయన కుమారులు ఎంతవరకు అర్థం చేసుకున్నారు? తమ బ్రతుకుల్లో వాటినెంతగా కన్పరుస్తున్నారు? తెలుగు బైబిలు ఈయనన్నట్లు తప్పా? బైబిల్ అర్థం చేసుకున్నవారి బ్రతుకులు లోకాన ఎంత ఘనంగా ఉంటాయో నేను ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఆయా రాతలు, మరనేక విషయాలు బైబిలును బట్టే ‘క్రైస్తవనాడు’ వివరిస్తుంది. చదవండి... ఆశ్చర్యకర బైబిలు అంశాలు తెలుసుకోండి. ధుర్బోధలతో, దుర్భర బ్రతుకులతో క్రైస్తవులను ‘బురిడీ’ కొట్టిస్తూ పబ్బం గడుపు కుంటున్నదెవరో ఎరగండి. క్రైస్తవులు చేసిన చేస్తున్న ‘ఘన పరిచర్యలో’ ఛీడ పురుగులెవరో తెల్సుకుని మరనేకులకు తెలపండి. విశ్వాసులు ప్రేమా పూర్వకంగా సేవకు ఇస్తున్న సొమ్ములు అట్టివారి ఆడి కార్లకు, బెంజ్ కార్లకు, స్కోడా కార్లకు, విల్లాలకు పెట్టుబడులై వారి ఆస్తులుగా మారుట హేయం. ఇది విశ్వాసులందరూ ఎరగాలి. మీరిచ్చే సొమ్ములు ఎలా వాడబడుతున్నయో పర్యవేక్షించుట తప్పని సరి పరిస్థితుల్లో మనమున్నామని క్రైస్తవులందరూ గుర్తించాలన్నది వాక్యమెరిగిన అనేకుల అభిప్రాయం. జాగ్రత్త సుమా!

-బ్రదర్ వైెయార్

# ట్రినిటీ లూథరన్ చర్చి మాజీ కోశాధికారి కుమార్ బాబును సన్మానించిన కాపర్లు

❒ ప్రసంగీకునిగా రెవ.ఆనంద్ ❒ అతిథ్యమించిన పాస్టర్ దానియేలు

విశాఖ రూరల్ & అర్బన్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున బ్రదర్ ఎం.యస్. కుమార్ బాబును సన్మానించారు. ‘యేసుని ప్రేమ సంఘము’ కాపరి రెవ.డానియేలు తన సంఘంలో కార్యక్రమం జరిగేందుకు అవకాశమిచ్చారు. ప్రసంగీకునిగా రెవ.ఆనంద్ విచ్చేశారు. కాపర్లను బలపరచే మాటలను చెప్పారు. సన్మాన కార్యక్రమంలో బ్రదర్ ఎం.యస్.కుమార్‌బాబు ట్రినిటీ సంఘ కాపరిగా ఉంటూ అనేకులకు సహకరించిన విధానం ఎంతైనా అభినందించదగినదని కాపర్లు అభిప్రాయపడ్డారు. ఆయన చేసిన సహాయసహకారాలకు ఈ సన్మానం ఏమాత్రం సరితూగదన్నారు. సన్మాన గ్రహిత ఎం.ఎస్.కుమార్‌బాబు మాట్లాడుతూ...తాను చేసిన చేస్తున్న సేవలు మరింత విస్తరింపజేస్తానన్నారు. అందుకోసం ప్రార్థనా సహకారాలు అందరూ అందించాలన్నారు. అనంతరం నిర్వాహకులు పాస్టర్ శాంసన్ భోజనాలు ఏర్పాటు చేసారు.



బ్రదర్ ఎం.యస్.కుమార్‌బాబు



రెవ.డానియేలు



బైబిలు ఎరుగుట, మరింత ఎరిగేందుకు ప్రశ్నించుటవల్లే లభిస్తుంది ‘నిత్యజీవము’

# దేవుడు పక్షపాతా?!

❑ పక్షపాతం చూపేవాడు దేవుడు ఎలా అవగలడు?

❑ రోమా 9:12,13,లలో యాకోబును ప్రేమించితిని, ‘ఏశావు’ను ద్వేషించితిని అని వారు పుట్టకముందే దేవుడు అన్నట్లు వ్రాయబడింది. అలా ఎందుకన్నారు దేవుడు?

ఇలాంటివెన్నో ప్రశ్నలు బైబిలుపై అనేకులు అడుగుతుంటారు? అట్టి వారిని చూస్తే నాకెంతో సంతోషం కలుగుతుంది. అది వారి అపనమ్మిక అని కొందరు ‘బుద్ధిహీనులు’ అట్టి వారిని గురించి మాట్లాడతారు. అట్లనరాదు. వారు దేవుని మరింత ఎరిగేందుకు ప్రశ్నిస్తున్నారు. జవాబు దొరికితే దేవునిలో అనగా వాక్యంలో ఎదుగుతుంటారు. అట్టివారికే మేలు కలుగుటకై అన్నీ సమకూడి జరుగుతాయన్నది రోమా పత్రిక8:28 ద్వారా దేవుడు మనకిస్తున్న భరోసా. అందుకే నాకట్టి వారిని చూస్తుంటే మహానందం కలుగుతుంది. అందుక్కారణం.... పదేళ్ల క్రితం నేనూ అట్టివాడినే. ప్రశ్నలు.. వాటికి జవాబులు తెల్సుకొనేందుకు నాకు సమయాసందర్భాలుండేవిగావు. చేతిలోనున్న ఆ కొంచెం డబ్బుకూడా ఖర్చైపోతున్నాదన్న ఆలోచనే ఉండేదికాదు. ఆ ఆసక్తే నేడు ‘క్రైస్తవనాడు’ పేపరు ద్వారా నన్నిలా మీ ముందుకు తెచ్చింది. అందుకు ‘దేవునికి స్తోత్రము’. ‘నిత్యజీవం’ ‘పరలోకం’ అడిగితే దేవుడు ఇవ్వరు! అందుకు తండ్రైన దేవుని, కుమారుడైన ‘యేసుక్రీస్తు’ని ఎరుగుట తప్పనిసరని చేసింది బైబిలు. నమ్మట్లేదా? ‘నర’లోకాన మనం ఘనులమై ‘పర’లోకానికి చేరేందుకు దేవుడేర్పరచిన సుళువైన కాడి ఇదే....

**★ అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ‘ఎరుగుటయే’ నిత్యజీవము.**

ప్రశ్నించుట నామోషిగా భావించకండి. అలా భావించేవారు ఈ లోకాన ‘ఏలాగోలా’ బ్రతికేద్దామన్న ఆలోచనగలవారే నంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. మనం ‘ఎలాగోలా’ బ్రతికేందుకు క్రైస్తవులంగా మారలేదన్నది గుర్తుంచుకోండి. ఆస్తులు లోకంలో మీతో ఎందరికో ఉన్నాయి. కానీ యేసుక్రీస్తు? తండ్రిచే ఆకర్షింపబడి యేసుక్రీస్తు నొద్దకు వచ్చామన్నది మరవకండి. అట్టి ఘనతను దేవునికే ఆపాదించండి. అతనివల్ల, ఆమెవల్ల క్రైస్తవులుగా మారామని ఆ ఘనతను వేరెవ్వరికీ ఇచ్చేట్లు మీ మాటలు, చేతలు ఉండకుండేట్లు జాగ్రత్త పడండి.

ఎదగడానికి రెండే మెట్లు.. ‘ప్రశ్నించడం, జవాబు తెలుసుకోవడం’ అని మహా టివి చూపుతుంది. అది ‘క్రైస్తవనాడు’లోనూ ఇచ్చాం. లోకానికి అర్థమైంది ప్రశ్నించి జవాబులెరగాలని. తద్వారా ‘లోకంలో’ ఎదుగుతామని. మరి పరలోకస్తులమని చెప్పుకుంటున్న మనలో అనేకులు ప్రశ్నించుటకు, జవాబులు ఎరిగేందుకు ఎందుకు నామోషిగా ఫీలవుతున్నారు?

దేవుని ఎరిగేందుకు ప్రశ్నించుటకు సిగ్గుపడువారు సువార్త ఏం ప్రకటించగలరు? సువార్త ప్రకటించే ‘పని’ నాది కాదు అనుకోండి. ఆ ‘పని’ క్రైస్తవులైన ప్రతి వారూ చేయాల్సిందేనని యేసు ఆజ్ఞగా చెప్పారు. వాక్యమును ఎరగండి... ఆ వాక్యమే మనల్ని ఈ లోకాన ఎలాగోలా బ్రతుక నియ్యదు. ఘనుల్ని చేస్తుంది. తద్వారా మహిమ పరుస్తుంది.

# ఎఐసిసి (విశాఖ) పున: ప్రారంభం!



ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఎఐసిసి) విశాఖ వరకు పున: ప్రారంభించబడిందన్న సంగతి పాఠకులకు తెలిసిందే. ప్రస్తుత కమిటీ వారు క్రైస్తవుల హక్కులకై తమ పోరాటాన్ని ఉద్భృతం చేయనున్నామన్నారు. విశాఖ క్రైస్తవులకు సమాధులకోసం స్థలం కమ్యూనిటీ హాళ్లు తదితర విషయాలకై తాము ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ విషయాలు సాధించేవారు రాజీలేని పోరాటం చేస్తామన్నారు అధ్యక్షులు ఎ.రవిబాబు. ఆయనకు తమ వంతు సహకారమందిస్తామన్నారు కాపర్లు. ఏవి ఎంత వరకు పొందగలమో వేచి చూడాల్సిందే అంటున్నారెందరో. విశాఖ రాజకీయ నాయకులతో సత్సంబంధాలు కలిగి అందర్నీ కలుపుకు వెళ్తూ సాధించుటలో పాస్టర్ ఎ.రవిబాబు సమర్థులేయన్నది అనేక కాపర్ల భావన.





ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు కలిమి కన్న ప్రేమ మిన్న

కాలపరిభ్రమణంలో ప్రాపంచిక జీవిత విలువలు పరిపరి విధాల పరిణామం చెంది చిట్టచివరకు నట్టనడిబజార్న పడి వికృతంగా విలయతాండవం చేస్తున్నాయి. దైవ ప్రసాదితమైన కలిమికి కొలువు చేస్తూ దైవాన్ని విస్మరిస్తున్నాడు నేటి మానవుడు. సంపన్నులకు విలువ, సంపన్న సాంఘీక వర్గాలకు విలువ, సంపన్న దేశాలకు విలువ, పేదల పట్ల మాత్రం పేలవంగా తేలిపోయే మొసలి కన్నీటి మాటల మూటలు, లేమి గలవారిని ప్రేమగా చూస్తే కలిమి కరిగిపోతుందని భయం.

యేసుక్రీస్తు జీవించిన రోజుల్లో ధనికుడైన యువకుడొకడు ఆయన్ని అడిగాడట. స్వామీ, స్వర్గానికి వెళ్ళాలంటే చేయవలసిన సత్కార్యాలేమిటని దైవాజ్ఞలను పాటించమన్నాడాయన. ఏ ఆజ్ఞలు? యువకుడి ప్రశ్న. అందుకు యేసు జవాబు : నరహత్య చేయరాదు. వ్యభిచరించరాదు. దొంగతనం చేయరాదు. దొంగసాక్ష్యం చెప్పరాదు. తల్లిదండ్రులను గౌరవించాలి. నిన్ను నువ్వు ప్రేమించుకున్నంతగా ఇతరులను ప్రేమించాలి. ఇవన్నీ చేస్తున్నాను, ఇంకా ఏమైనా... ప్రేమించడమంటే ఏమిటో విప్పి చెప్పాడు : నీవు పరిపూర్ణ స్థాయి సాధించాలంటే, నీకున్న ఆస్తి అమ్మి బీదలకు పంచి, నీవు నన్ను వెంబడించు'' కొండల బండలు క్రిందకు దొర్లగా, గుండెలు పిండిన రక్తస్రావం. చిన్నబుచ్చుకున్న చిన్నవాడు విచారంగా సాక్షాత్కరిస్తుంది. నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో నీ చుట్టూ ఉన్నవారిని అలా ప్రేమించు. స్వనీతిని, సంపదను కాదు, దైవాన్ని దైవాజ్ఞలను అనుసరించు. కలిమిని కాదు, దాన్ని కలిగించిన వాణ్ణి పూజించు. ఎన్నో ఇలాంటి ప్రబోధాలున్న గ్రంథం ఒకటుంది.

యేసుక్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మాకు వ్రాయండి. ఆయన జీవిత చరిత్ర ప్రబోధాలు, వాటిపై వ్యాఖలు ఉన్న ఈ పుస్తకాన్ని ఉచితంగా పంపిస్తాం.

నిరీక్షణ

ఇదీ అడ్రసు
పోస్టుబాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!



"వివాహము అన్ని విషయములలో ఘనమైనది".... (హెబ్రీ 13:4)

"దేవర నీ దీవెనలు"



## క్రైస్తవ కళ్యాణ పరిచయ వేదిక

(డినామినేషన్ బేదం లేకుండా అందరూ పాల్గొనవచ్చును)



ప్రభువునందు ప్రియులైన విశ్వాసులకు,

మానవుల మేలు కొరకు జ్ఞానియైన దేవుడు ఈ భూమిపైన వివాహ పద్ధతిని నిర్ణయించగా, ప్రస్తుత సమాజంలో క్రైస్తవ వివాహ సంబంధములు చాలా కష్టమవుతున్నది. ఈ పరిస్థితులలో తల్లిదండ్రులు పడుచున్న ప్రయాసను అర్థం చేసుకొని వారి భారాన్ని తగ్గించుట కొరకు గత కాలంలో తేది. 12-07-2008 నాడు **"వధూ వరుల వివాహ పరిచయ వేదిక"** ఏర్పాటు చేసియున్నాము. తేది. 19-09-2012 **"సిమ్స్ ప్లాటినమ్ బాప్టిస్ట్ చర్చ్"**, విజయనగరం వారు నిర్వహించిన ఉత్తరాంధ్రా యూత్ రిట్రీట్‌లో పాల్గొన్న యువతీ యువకులను దృష్టిలో పెట్టుకొని పెద్దల సలహా మేరకు మరలా ఈ వివాహవేదికను ఏర్పాటుచేయుచున్నామని తెలియజేయుటకు సంతోషించుచున్నాము. ఈ వేదికను అందరూ సద్వినియోగం చేసుకుంటారని ఆశించుచున్నాము.

**స్థలం : సిమ్స్ ప్లాటినమ్ బాప్టిస్ట్ చర్చ్, విజయనగరం**

తేది : **12-11-2012** సోమవారం

సమయం : ఉ॥ **8**గం.ల నుండి సా॥ **5**గం.ల వరకు

రిజిస్ట్రేషన్ : రూ. 500/- (అక్షరములా ఐదు వందల రూపాయలు మాత్రమే)

**గమనిక :** పాల్గొనదలచిన వధూవరులు, వారి పూర్తి బయోడేటా, ఫుల్ సైజ్ ఫోటోలతో తేది. **10-11-2012** లోగా రిజిస్ట్రేషన్ చేయుంచుకొనవలెను.

D.C.W.A
&
I.B.W.A
వారి సహకారంతో...

వివరములకు :
"సంఘమిత్ర" డా॥ ఆర్.ఎస్. జాన్
& శ్రీమతి ఆశా జాన్
S.M.B. Church, విజయనగరం
సెల్ : 94401 55007, 98482 53575, 73866 80571
e.mail : rsjohnvzm@gmail.com


**చర్చిల్లో, సభల్లో ఒకరు బోధిస్తుంటారు లేక ప్రార్థిస్తుంటారు. 'మరొకడు' ఆ వెనకే నిలబడి 'ఫోన్' మాట్లాడుతుంటాడు. నమ్మట్లేదా? లేక మీరూ అట్టి సంగతులను చూచారా? అట్టి వారినేమనాలి? ఆలోచించండి!**

(త్వరలో అట్టి సన్నివేశానికి సంబంధించిన ఫోటోలతో సహా ప్రచురిస్తాం)


మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము. కీర్తన 90:12

HARVEST 0891-2712518

2013 కేలెండర్స్

మా వద్ద సిద్ధముగా ఉన్నవి



ఆర్డర్‌పై మీ పేరు, చిరునామాలు ప్రింటింగ్ చేయబడును

Availble at REASONABLE PRICE

Contact
PRASAD PRINTING PRESS
48-6-30, Behind Ramatalkies, Visakhapatnam-530 016
Ph: 0891-2712518, 9440190671




*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*